

నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?: హోం మంత్రి అనితపై జేసీ అసంతృప్తి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలిస్తాం: భట్టి

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 338 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 24-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలి

- ★సీఎస్ఓను కోరిన మంత్రి నారా లోకేశ్
- ★దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్ కీలక భేటీలు
- ★ఏపీ విద్యార్థుల ప్రత్యేక కోర్సుల కోసం కేంబ్రిడ్జి వర్సిటీతో చర్చలు
- ★టెక్నాలజీ, విద్యారంగాల్లో భాగస్వామ్యం కావాలని అంతర్జాతీయ సంస్థలకు విజ్ఞప్తి
- ★ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం చెబుతామన్న సంస్థల ప్రతినిధులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులు, ప్రతిష్ఠాత్మక సంస్థల భాగస్వామ్యాలు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు ఆయన టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ (ఉాఎఎవత్బతీవ), ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు, విద్యాభివృద్ధికి మిగతా..2లో

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని స్పష్టం చేసిన జగన్



భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ

కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు

ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన

తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక ప్రకటన చేశారు. మిగతా..2లో




## పర్యాటకానికి ఏపీ అన్‌లాక్ సీఎం

- ●పర్యాటక ప్రాజెక్టుల కోసం ఏపీని అన్‌లాక్ చేశామన్న సీఎం చంద్రబాబు
- ●ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- ●విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు
- ●పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు వెల్లడి
- ●గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం ఏర్పాటుకు తమారా సంస్థ ఆసక్తి

## సిరిసిల్ల జిల్లాను ఎత్తేసే కుట్రలో రేవంత్ రెడ్డి ఉన్నారు: కేటీఆర్

ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న కేటీఆర్



సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగురుతుందన్న కేటీఆర్

అన్ని వార్డులను గెలవడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని శ్రేణులకు పిలుపు

హైదరాబాద్: సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలపై వార్డుల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. మెజారిటీ కాదు.. అన్ని వార్డులు గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్ఎస్ పాలనలో ఎలా అభివృద్ధి చెందిందో మిగతా..2లో

## మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు.. తెలంగాణకు టాటా గ్రూప్ అండ

- ❖దావోస్‌లో టాటా గ్రూప్‌తో పలు కీలక ప్రాజెక్టులకు తెలంగాణ ఒప్పందం
- ❖మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కానున్న టాటా
- ❖హైదరాబాద్ క్రీడా మైదానాల అభివృద్ధికి టాటా చేయూత
- ❖పుణ్యక్షేత్రాల్లో హోటళ్ల నిర్మాణానికి టాటా ఆసక్తి



హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్యమంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు'లో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అలాగే భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులు నిర్మించేందుకు కూడా టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ ఒప్పందాలు రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.



## ఫోన్ ట్యాపింగ్ కేసు... ఈసారి కేటీఆర్ కు సిట్ నోటీసులు

- ●నేడు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- ●జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ
- ●రెండు రోజుల క్రితమే హరీశ్ రావును ప్రశ్నించిన అధికారులు

## కర్ణాటక అసెంబ్లీలో రగడ.. గవర్నర్ పై ప్రభుత్వం ఆగ్రహం



ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం పూర్తిగా చదవకుండానే వెళ్లిపోయిన గవర్నర్

గవర్నర్ ను అడ్డుకుంటూ నిలదీసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



## మదురోను బంధించడానికి రహస్య ఆయుధం వాడామన్న ట్రంప్

- ●అలాంటి ఆయుధాలు తమ దగ్గర చాలా ఉన్నాయని వెల్లడి
- ●వెనెజువెలా ఆపరేషన్ లో సూపర్ సోనిక్ మిసైల్ వాడినట్లు వివరణ
- ●మదురో బిల్డింగ్ లో విధులు నిర్వహించిన గార్డ్ మాటలు వైరల్

## పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్

- }ఇతర వ్యక్తుల మధ్య జరిగే వాటిని జనసేనకు ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న పవన్
- }వివాహేతర సంబంధాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- }దుష్ప్రచాలను పార్టీ శ్రేణులు ఖండించాలని సూచన



అమరావతి: జనసేన పార్టీపై ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు కాపు కాస్తున్నారని... పార్టీ పట్ల వారికున్న నిబద్ధత చాలా గొప్పదని ఏపీ డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి, మిగతా..2లో

## దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ... రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

- ●పరస్పర సహకారంతో అభివృద్ధిపై ఇరు నేతల చర్చ
- ●ఏపీ విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతిని వివరించిన నారా లోకేశ్
- ●తెలంగాణ స్కిల్ క్యాంపస్‌లను చూడాలని లోకేష్‌కు రేవంత్ ఆహ్వానం
- ●మేడారం జాతరకు రావాలని లోకేష్‌ను ఆహ్వానించిన సీఎం



అమరావతి/హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల మధ్య స్నేహపూర్వక భేటీ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల అభివృద్ధి, మిగతా..2లో

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ... ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి



మావోయిస్టుల ఏరివేత ముమ్మరం

సారండా అడవుల్లో భద్రతా దళాల వేట

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం

## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి



జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం

200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం

## మదురోను బంధించడానికి రహస్య ఆయుధం వాడామన్న ట్రంప్

ఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురో ను బంధించేందుకు చేపట్టిన 'ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్' లో రహస్య ఆయుధాన్ని వాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. అమెరికా బలగాలు కారకాస్ లోని మదురో నివాసంపై దిగి ఆయనను, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ ను బంధించి అమెరికాకు తరలించారు. ఈ సందర్భంగా మదురో భవనంలో భద్రతా విధులు నిర్వర్తిస్తున్న గార్డులకు భయానక పరిస్థితి ఎదురైందని, అమెరికా సైనికులపై తలపడే శక్తిలేక నిర్వీర్యమయ్యారని అప్పట్లో వార్తలు వెలువడ్డాయి. 'అమెరికా రహస్య ఆయుధం ప్రయోగించడంతో మాలో చాలామంది నిర్వీర్యమయ్యారు. కొంతమందికి ముక్కు నుంచి రక్తం కారింది. మరికొందరు వాంతులు చేసుకుంటూ కుప్పకూలిపోయారు' అంటూ ఓ గార్డు చెప్పిన మాటలు మీడియాలో వైరల్ గా మారాయి. తాజాగా ఈ విషయంపై డొనాల్డ్ ట్రంప్ వాస్తవాలను వెల్లడించారు. వెనెజువెలా అధ్యక్షుడి నివాసంపై జరిపిన దాడిలో రహస్య ఆయుధం వాడిన విషయం నిజమేనని చెప్పారు. అయితే, అదేమిటనే విషయం మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. అదొక్కటే కాదు.. అలాంటి రహస్య ఆయుధాలు తమ వద్ద చాలా ఉన్నాయని, వాటి గురించి ప్రపంచానికి తెలియకపోవడమే మంచిదని ఆయన అన్నారు.

## పర్యాటకానికి ఏపీ అన్‌లాక్ సీఎం

అమరావతి: ఏపీలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం రాష్ట్రాన్ని పూర్తిగా అన్‌లాక్ చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆయన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలపై ప్రధానంగా దృష్టి సారించారు. సదస్సులో భాగంగా తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలను ఆమెకు వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడిదారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో, అలాగే కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేయడానికి అపార అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు, గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు, విశాఖ వంటి నగరాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. మరోవైపు కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటితోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఇప్పటికే అమరావతిలోని ఓ ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో తమ సంస్థ యువతకు ఏఐలో శిక్షణనిస్తోందని కాలిబో ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించాలని చంద్రబాబు సూచించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ సెజ్‌లో ఒక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాలిబో ఏఐ సంస్థను ఆయన ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్ కూడా పాల్గొన్నారు.

## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి

ఢిల్లీ: జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.

## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ... ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

హైదరాబాద్: ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు. మృతుల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసు... ఈసారి కేటీఆర్ కు సిట్ నోటీసులు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. నేడు (జనవరి 23, శుక్రవారం) ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో ఆదేశించింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలపై సిట్ అధికారులు 2024 మార్చి నుంచి దర్యాప్తు జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో కొందరిపై ప్రధాన అభియోగపత్రం దాఖలు చేయగా, విచారణను మరింత లోతుగా కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా రెండు రోజుల క్రితం (ఈ నెల 20న) మాజీ మంత్రి హరీశ్ రావును అధికారులు సుమారు 7 గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ.. "ఉద్యమాలు మాకు కొత్త కాదు, మీలాగా పారిపోలేదు. ఇలాంటి అక్రమ కేసులు సమైక్య రాష్ట్రంలో చాలా పెట్టారు" అంటూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. హరీశ్ రావు విచారణ ముగిసిన రెండు రోజులకే కేటీఆర్‌కు నోటీసులు రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## సిరిసిల్ల జిల్లాను ఎత్తేసే కుట్రలో రేవంత్ రెడ్డి ఉన్నారు

మొదటి పేజి తరువాయి

ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు. "మన పని మనమే చెప్పుకోవాలి.. వేరే వాళ్లు చెప్పరు" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇక స్థానిక ఎన్నికలు లేవని, నేరుగా సాధారణ ఎన్నికలే ఉంటాయని గుర్తుచేస్తూ, ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. జిల్లాల పునర్విభజన పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలనే కుట్రలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ అంశం ప్రజల్లో, న్యాయవాదులు, మేధావుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. రేవంత్ పాలనను తుగ్లక్ తరహా పాలనగా అభివర్ణించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ షాక్‌లో ఉందని, అందుకే కార్పొరేషన్ ఎన్నికలకు భయపడుతోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 40 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలు బీఆర్‌ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. సిరిసిల్ల పట్టణం గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌కు దూరంగా ఉందని, బీఆర్‌ఎస్ ఆవిర్భావం తర్వాత మున్సిపాలిటీపై పూర్తి ఆధిపత్యం సాధించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ పెట్టిందో గడపగడపకు తీసుకెళ్లాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుబంధు, బతుకమ్మ చీరలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు, నేతన్నల సమస్యలు అన్నింటినీ ప్రజలకు వివరించాలని సూచించారు. నేతన్నలకు నిజమైన అండగా నిలిచింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను తానే నేరుగా పర్యవేక్షిస్తానని ప్రకటించిన కేటీఆర్... ప్రజలు ఎప్పుడూ గులాబీ జెండా వైపేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త, ప్రతి వార్డు ఇంచార్జి ఇంటింటి ప్రచారం చేసి, అభివృద్ధిని చెప్పి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

## పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. సంస్థాగత అంశాలపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేన పార్టీకి ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకంగా వివాహేతర సంబంధాలు వంటి వ్యక్తిగత అంశాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాలని సూచించారు.

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత (ఎల్వోపీ) హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు.

అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.

భూ సర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ'

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు

కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

## విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలి

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు, విద్యాభివృద్ధికి ఉన్న అవకాశాలను వారికి వివరించి, కీలక ప్రతిపాదనలు ముందుంచారు.

విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

ముందుగా, యాక్సెంచర్ చీఫ్ స్ట్రాటజీ & సర్వీస్ ఆఫీసర్ (సీఎస్ఓ) మనీష్ శర్మతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో తమ గ్లోబల్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను సద్వినియోగం చేసుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్, డిజిటల్ కార్యకలాపాలకు విశాఖను కేంద్రంగా మార్చుకోవాలని సూచించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధికి తమ 'ఫ్యూచర్ రైట్ స్కిల్స్ నెట్‌వర్క్' ద్వారా సహకారం అందించి, సంస్థకు అవసరమైన వర్క్‌ఫోర్స్‌ను తయారు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి క్వాంటం వ్యాలీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లలో భాగస్వామ్యం కావాలని కూడా ఆహ్వానించారు.

దీనిపై మనీష్ శర్మ స్పందిస్తూ.. ఏఐ టాలెంట్ అభివృద్ధిపై తమ సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 80,000 మంది ఏఐ నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని, ఇందులో ఎక్కువ భాగం భారత్‌పైనే దృష్టి సారించామని వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఏపీ విద్యార్థులకు కేంబ్రిడ్జి కోర్సులు

అనంతరం, కేంబ్రిడ్జి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8-10 తరగతుల విద్యార్థులకు వాతావరణ మార్పులు, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి జాయింట్ రీసెర్చ్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకోవాలని ప్రతిపాదించారు. ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ తిరుపతి వంటి సంస్థలతో కలిసి ఏఐ, డేటా సైన్స్ వంటి అధునాతన రంగాల్లో పరిశోధనలు చేపట్టే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన డెబ్బీ ప్రెంటిస్, భారత్‌లో తాము ఇప్పటికే క్లైమేట్ ఎడ్యుకేషన్, డిజిటల్ స్కిల్స్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు.

## దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ... రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

ప్రగతి ప్రణాళికలపై ఇరువురు నేతలు ఫలవంతమైన చర్చలు జరిపారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి నారా లోకేశ్... సీఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ప్రతిగా సీఎం రేవంత్ రెడ్డి కూడా లోకేశ్ ను సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న విద్యా సంస్కరణలు, ఐటీ రంగంలో సాధిస్తున్న ప్రగతిని లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' కోసం తీసుకుంటున్న చర్యలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాల గురించి చర్చించారు. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి, తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ముఖ్యంగా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణలోని ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ క్యాంపస్‌లను సందర్శించి, అక్కడ అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించాలని లోకేశ్ ను ఆయన ఆహ్వానించారు. అలాగే, కోట్లాది మంది భక్తులు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని వందల కోట్ల రూపాయలతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, తప్పకుండా వనదేవతలను దర్శించుకోవాలని లోకేష్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు పరస్పరం పోటీపడుతూనే, అభివృద్ధి విషయంలో సహకరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో ముందుకెళితే దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కర్ణాటక అసెంబ్లీలో రగడ.. గవర్నర్ పై ప్రభుత్వం ఆగ్రహం

కర్ణాటక: కర్ణాటక అసెంబ్లీలో వివాదం చెలరేగింది. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తన ప్రసంగాన్ని రెండు మాటలతోనే ముగించి సభలో నుంచి వెళ్లిపోయారు. ఉపాధి హామీ పథకంపై కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని గెహ్లాట్ చదవలేదు. దీంతో గవర్నర్ గెహ్లాట్ తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మండిపడుతుండగా.. బీజేపీ ఎమ్మెల్యేలు గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ సమర్థిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ప్రసంగించాల్సి ఉంది. సాధారణంగా ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగం కాపీని గవర్నర్ సభలో చదువుతారు. ఈ సంప్రదాయం మేరకు సిద్ధరామయ్య ప్రభుత్వం గవర్నర్ కు ప్రసంగం కాపీ అందించింది. అయితే, అందులో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేసిన మార్పులను వ్యతిరేకించింది. కేంద్రం తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఈ ప్రసంగం కాపీలో ప్రస్తావించింది. దీనిని చదివేందుకు నిరాకరించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్.. సింపుల్ గా 'రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ ప్రసంగాన్ని ముగించేశారు. ఆపై సభలో నుంచి వెళ్లిపోతుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆయనను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అని సీఎం సిద్ధరామయ్య కూడా గవర్నర్ పై మండిపడ్డారు. అయితే, కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని చదవకూడదని గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అవమానించాలన్న కాంగ్రెస్ కుటిల ప్రయత్నాన్ని సరిగ్గా తిప్పికొట్టారంటూ గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర కొనియాడారు. గవర్నర్ పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనకు సీఎం సిద్ధరామయ్య క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## కమలహాసన్, విజయ్ పార్టీలకు గుర్తులు కేటాయించిన ఎన్నికల సంఘం

తమిళనాడు: తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో, నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే), కమల్ హాసన్ నాయకత్వంలోని 'మక్కల్ నీది మయ్యం' (ఎంఎన్ఎం) పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గుర్తులను కేటాయించింది. విజయ్ పార్టీకి 'విజిల్' గుర్తు లభించగా, కమల్ పార్టీకి 'బ్యాటరీ టార్చ్' గుర్తును ఖరారు చేశారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్న విజయ్ పార్టీ టీవీకేకు ఇది ఒక కీలకమైన ముందడుగు. రాష్ట్రవ్యాప్తంగా తమ అభ్యర్థులందరికీ ఒకే గుర్తు ఉండాలని పార్టీ చేసిన అభ్యర్థనను ఈసీఐ ఆమోదించింది. అవినీతి, అక్రమ పాలనపై గళం విప్పేందుకు, ప్రజలను చైతన్యపరిచేందుకు విజిల్ గుర్తు తమ విధానాలకు ప్రతీకగా నిలుస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ రాజకీయ ప్రవేశంతో ఇప్పటికే యువతలో ఉన్న ఆసక్తిని ఓట్లుగా మలుచుకోవడంలో ఈ గుర్తు కీలకం కానుంది. మరోవైపు, కమల్ హాసన్ పార్టీ ఎంఎన్ఎంకు 'బ్యాటరీ టార్చ్' గుర్తును కొనసాగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. 2021 ఎన్నికల్లో కూడా ఇదే గుర్తుతో పోటీ చేసినందున, ఓటర్లకు సులభంగా గుర్తుండేందుకు, పార్టీ గుర్తింపును కొనసాగించేందుకు తమకు పాత గుర్తునే కేటాయించాలని ఎంఎన్ఎం కోరింది. గత ఎన్నికల్లో ఒక్క సీటు గెలవకపోయినా, టార్చ్ లైట్ గుర్తుతో తమ మద్దతును పటిష్టం చేసుకోవాలని కమల్ పార్టీ భావిస్తోంది. రెండు పార్టీలకు గుర్తులు ఖరారు కావడంతో, ఇక అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, పొత్తుల చర్చలపై దృష్టి సారించనున్నాయి. తమిళ రాజకీయాల్లో తమదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్న ఈ నూతన తరం పార్టీలకు, గుర్తుల కేటాయింపు 2026 ఎన్నికల ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

## జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్.. దావోస్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి: క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక ముందడుగు వేయనుందని, 2026 జులై నాటికి దక్షిణాసియాలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఆవిష్కరించనున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆయన పాల్గొన్నారు. "నైపుణ్యాలు, సహకారంతో క్వాంటమ్ ఆవిష్కరణలను వేగవంతం చేయడం" అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో లోకేశ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని తెలిపారు. 2024లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్, 2030 నాటికి 41.8 శాతం వార్షిక సగటు వృద్ధి రేటుతో 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అయితే, ఈ రంగానికి అవసరమైన నిపుణుల్లో ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒకవంతు మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఈ నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు. ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో 133-క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ 2ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఇది భారతదేశంలోనే తొలి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌కు కేంద్రంగా ఉంటుందని తెలిపారు.

## వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో సీఎం రేవంత్ భేటీ

దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఔజుఖీ ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

ఫ్యూచర్‌సిటీలో యూపీసీ వోల్ట్ సంస్థ రూ.5వేల కోట్ల పెట్టుబడులు

భారత్ ఫ్యూచర్ సిటీలో రూ.5వేల కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు యూపీసీ వోల్ట్ సంస్థ ముందుకొచ్చింది. ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఆ సంస్థ ఎంవోయూ చేసుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్‌తో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బృందం సమావేశమైంది. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిపి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్‌ను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికిపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.

## తెలుగు రాష్ట్రాల మీదుగా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్: తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేటాయిస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా వెళ్లడం ప్రయాణికులకు ఉపయుక్తం కానుంది. చర్లపల్లి జంక్షన్ నుంచి తిరువనంతపురం మధ్య సూపర్ ఫాస్ట్ రైలును కేటాయించింది. శుక్రవారం తిరువనంతపురం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. తెలంగాణలో నల్గొండ, మిర్యాలగూడ.. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగనుంది. తిరువనంతపురంలో ఉదయం 10.45 గంటలకు ప్రారంభమై.. చర్లపల్లికి మరుసటి రోజు సాయంత్రం 4.30 గంటలకు చేరుకుంటుంది. తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కేటాయించడం పట్ల.. ప్రధాని మోదీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

తొలి రైలు ఇలా..

ఇప్పటికే చర్లపల్లి - ముజఫర్‌పూర్ (బిహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసు నడుస్తోంది. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక వసతులున్న అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కేంద్రం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. చర్లపల్లి - ముజఫర్‌పూర్ మధ్య అమృత్ భారత్ రైలు తెలంగాణలోని చర్లపల్లి నుంచి ఉదయం 4.05 గంటలకు ప్రారంభమై.. కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, సిర్పూర్ కాగజ్‌నగర్ మీదుగా మహారాష్ట్రలోకి అడుగుపెడుతుంది. ముజఫర్‌పూర్‌కు మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు చేరుకుంటుంది.

## రేవంత్ రెడ్డికి, సైబర్ నేరగాడికి పెద్ద తేడా లేదు

హైదరాబాద్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ కావడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ప్రవర్తనకు, ఒక సైబర్ నేరగాడి ప్రవర్తనకు పెద్ద తేడా లేదంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం ఖజానా నుంచి డబ్బులు ఖర్చు చేశామని, కానీ రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజల ఖాతాల నుంచే డబ్బులు తీసుకుంటానంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు మంత్రులను నిలదీస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, దృష్టి మళ్లించేందుకు సిట్ నోటీసులు పంపుతున్నారని విమర్శించారు. తాను, కేటీఆర్... ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నిస్తున్నందు వల్లే ఈ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోమని, హామీల అమలుపై ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టం చేశారు. డైవర్షన్ రాజకీయాలు చేస్తూ నీ బావమరిది కుంభకోణం బయటకు రాకుండా చూడాలనే ప్రయత్నమా? అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

## నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?: హోం మంత్రి అనితపై జేసీ అసంతృప్తి

టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. "నాకు ఈ రోజు గన్?మెన్లు లేరు. హోం మంత్రికి ఎన్నిసార్లు లెటర్లు రాసినా పట్టించుకోలేదు. మీరు నన్ను, ఎమ్మెల్యేను అవమానిస్తున్నారు. మాకు కూడా బాధలు ఉంటాయి. అనితమ్మా.. ఇది నా తప్పో, నీ తప్పో, పోలీసుల తప్పో తెలియదు కానీ, ఇది ఎమ్మెల్యేకు జరిగిన అవమానం" అని వ్యాఖ్యానించారు. గన్ లైసెన్సులు కూడా రెన్యూవల్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నామని జేసీ ఆవేదన వ్యక్తం చేశారు. "నా పరిస్థితే ఇలా ఉంటే ఇక పార్టీ కార్యకర్తల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కనీసం తమ వినతులను కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

## లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలిస్తాం: భట్టి

మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం జంగాం, బూసిమెట్ట, కెరమెరి మండలం మోడి గ్రామాల్లో గురువారం నిర్వహించిన సభలు, గ్రామస్థులతో ముఖాముఖీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు, మహిళా సంఘాలకు రాయితీ రుణాలు, రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో పోటీపడేలా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మిస్తున్నామని చెప్పారు.

## నందికొట్కూరు పట్టణంలో పీ.ఎం ఎస్.వి.ఎ.నిధి 2.0 పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థిక భరోసా 411 మందికి రూ.77.55 లక్షల రుణాలు మంజూరు



**నందికొట్కూరు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలోఉన్న జై కిసాన్ పార్క్ నందుఈ రోజు(మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో అమలవుతున్న పీ.ఎం --ఎస్.వి.ఎ.నిధి 2.0 పథకం ద్వారా వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి అందుతున్న సహాయంపై అవగాహన కల్పించారు. ఈ పథకం కింద నందికొట్కూరు పట్టణంలో మొత్తం 411 మంది వీధి వ్యాపారులకు రూ.77,55,000/- (అక్షరాలా రూపాయలు డెబ్బై ఏడు లక్షల యాభై ఐదు వేల మాత్రమే) రుణాలు మంజూరైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డిమరియు నందికొట్మాకూరు సొసైటీ చైర్మన్ ముర్తుజావలి మాట్లాడుతూ చిన్న వ్యాపారులు మరియు వీధి వ్యాపారులు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీ.ఎం --ఎస్.వి.ఎ నిధి 2.0 పథకాన్ని ఎంతో సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా వ్యాపార విస్తరణకు అవసరమైన మూలధనం లభించి, వ్యాపారుల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా వీధి వ్యాపారుల ద్వారా మంజూరైన రుణాల విలువను ప్రతిబింబించే మెగా చెక్?ను ప్రతిష్టాత్మకంగాఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బ్యాంకు అధికారులు , మెప్మ సిబ్బంది, మరియు వీధి వ్యాపారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ గుంతకల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ వి రాజాబాబు



**గుంతకల్లు రిపోర్టర్ కసాపురం సురేష్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.వి రాజబాబు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలకు వాహనదారులకు కొత్త సంవత్సర మరియు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ -- గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వినూత్న అవగాహన కార్యక్రమం చేపట్టింది. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు రవాణా సంస్థ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గుత్తి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొని వాహనదారులు, ప్రయాణికులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వాహన డ్రైవర్?కు ఒక గులాబీ పువ్వును అందజేస్తూ సీటు బెల్ట్ వినియోగం, ఓవర్ స్పీడ్ ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ దుష్ప్రభావాలు, రోడ్డు సిగ్నల్స్ పాటించాల్సిన అవసరం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజబాబు,మనోహర్ రెడ్డి, ఏ ఎం వీ ఐ లహరి మరియు వారి సిబ్బంది మాట్లాడుతూ, చిన్న జాగ్రత్తలే పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని, ప్రతి పౌరుడు రోడ్డు భద్రతపై బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో గేట్స్ కరెస్పాండెంట్ పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీమతి శ్రీవాణి, ఎండి రఘునాథ రెడ్డి, ఏవో ఇంతియాజ్ బాషా, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సాయినాథ్ రెడ్డితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతే రేపటి రోడ్డు భద్రతకు మార్గదర్శకులని చాటి చెప్పుతూ, సమాజానికి ఒక శక్తివంతమైన సందేశాన్ని అందించారు.

## నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్యకు వినతి పత్రం

జూపాడు బంగ్లా సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో....



**నందికొట్కూరు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** జూపాడు బంగ్లా మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ,ఆకుల రాము, నందికొట్కూరు ఎమ్మెల్యే గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని, మార్చి ఆఖరి వరకు కెసి కెనాల్ కు నీరు అందించి రైతులను ఆదుకోవాలని. పక్కాగృహాలకు నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలి. మండలంలోని భాస్కరపురం, పారుమంచాల తదితర గ్రామాల్లోని ఎస్సీ బీసీ కాలనీలలో డ్రైనేజీలు నిర్మించాలని రైతులు పండించిన కందులు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. డప్పు కళాకారులకు 7000 పెన్షన్ పెంచాలని డప్పు గజ్జలు డ్రెస్సు ఇవ్వాలని. డప్పు కళాకారులకు సెల్ఫ్ డిక్లేషన్ ద్వారా పెన్షన్ ఆన్లైన్ చేయాలి, ప్రతి డప్పు కళాకారునికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. గుంతలు తీసే కాటి కాపరి బేగరీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డు మంజూరు చేయాలని వారికి గౌరవ వేతనం ఇవ్వాలన్నారు మండలంలోని నిరుపేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు ఐదు లక్షలు మంజూరు చేయాలని వారు కోరారు. మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించి జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించి పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు వేతనం 700 ఇవ్వాలని పనిముట్లు ఇవ్వాలని తంగడంచ చెక్పోస్ట్ వద్ద యూటర్న్ నియమించాలని.తదితర సమస్యలు పరిష్కారం చేయాలని వారుడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రతాప్, దేవరాజు, నూర్జహాన్, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు

## శ్రీశైలం మండలం సున్నిపెంట డిగ్రీ కళాశాల ల నందువిద్యార్థులచే ఓటర్స్ డే ప్రతిజ్ఞ!










**శ్రీశైలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సున్నిపెంట,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర!మరియు స్థానిక మండల రెవెన్యూ అధికారుల!ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులచే ఓటర్స్ డే! సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞను, చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హుస్సేన్ భాష, అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని!ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తహసీలుదారు, కె.వి . శ్రీనివాసులు, మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన విద్యార్థులు ఓటు హక్కును తప్పక నమోదు చేసుకుని, 100% ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వా. మహేశ్వరరెడ్డి, మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను మరియు ప్రజాస్వామ్యంలో ఓటడు పాత్రను వివరించారు. ఓటర్స్ డే సందర్భంగా కళాళాలలో నిర్వహించిన వకృత్వ మరియు వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను వారికి అందజేశారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి , కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె. రాజన్న, టి,ఇందిరా ప్రియదర్శిని, ఎస్. పూర్ణేశ్వరరెడ్డి, వై,కిరణ్ కుమార్, మండల రెవెన్యూ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తుగ్గలి సచివాలయంలో కరెంటు చోద్యం. చూసి చూడునట్లు వ్యవహరిస్తున్న అధికారులు.



**తుగ్గలి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి స్థానిక సచివాలయం నందు శుక్రవారం నందు బహిరంగంగా ఒక ఎలక్ట్రానిక్ బైకును ఉంచి సచివాలయం ఎలక్ట్రానిక్ బోర్డు ద్వారా చార్జింగ్ పెట్టుకోవడం జరిగింది. ఎందుకు ఎవరు పెట్టారు, ఎందుకోసం పెట్టారు, వారు బైకు ఎవరిది , అనే విషయమై సచివాల సిబ్బందిని మరియు మండల పరిషత్ అధికారులు ఆరా తీయగా ఎటువంటి సమాధానం లేకపోలేదు. ఇంత జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యమా, లేకపోతే అధికారుల బైక, అనేదానిపై విచారణ చేస్తే తప్ప ఎవరూ బయటపడడం లేదని అర్థమవుతుంది. పబ్లితంగా సచివాలయంలో ఇలాంటి కరెంటు చోద్యం చేస్తున్న పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికల్లో వైయస్సార్సీపి ప్రభంజనం సృష్టించాలి

అల్లూరి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు పాడేరు నియోజక ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు కార్యకర్తలకు పిలుపు.







**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో వైయస్సార్సీపి అన్నీ చోట్ల శత శాతం గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త,నాయకులు కష్టించి పనిచేసి గెలిపించుకునేందుకు ఇప్పటి నుండే ముందుకు ప్రభంజనంలా సాగాలని జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజు పిలుపు నిచ్చారు. కొయ్యూరు మండల కేంద్రంలో శుక్రవారం వైసిపి ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సంస్థాగత ఎన్నికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలాధ్యక్షులు మరియూ సీనియర్ వైసిపి నాయకులు బడుగు రమేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు బిడిజాన అప్పారావు, రాష్ట్ర మహిళా విభాగపు కార్యదర్శి జైతి రాజులమ్మ, నీలాపు సూరిబాబు, జల్లి బాబులు, ముసిలి నాయుడు తదితరుల ఆధ్వర్యంలో శుక్రవారం సింగవరం పి అర్ గెస్టు హౌస్ వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ వైసిపి లో క్రియాశీలకులు,కార్యకర్తలే బలమని అన్నారు. నియోజక వర్గ పరిధిలో కొయ్యూరు మండలంలో పార్టీ గత ఎన్నికల ముందు ఏ విధంగా ఉందో నేటికీ అదే విధంగా ఉండటం పట్ల ఎమ్మెల్యే అభినందనలు వ్యక్తం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో నడిచి మండలంలో అన్నీ సర్పంచ్ లు, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ వైసిపి పార్టీ నాయకులను,కార్యకర్తలను టార్గెట్ చేస్తూ పనిచేస్తున్నారని, మిరెన్ని అడ్డంకులు పెట్టినా, ఆంక్షలు విధించినా ఈ కొయ్యూరు మండలంలో ఎక్కడా ఏమి చేయలేరని, తాము అధికారంలో ఉన్నప్పుడేలా ఉన్నామో అధికారంలో లేకున్నా అంతా ఒకే మాటతో కలిసి పనిచేస్తున్నామని టీడీపీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా స్థానిక ఎన్నికల్లో కొయ్యూరు మండలం లో వైసిపి దే విజయం సాదిస్తుందని ఆయన వైసిపి నాయకులు, కార్యకర్తల హర్ష ధ్వనుల మధ్య ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధ్యక్షులు బిడిజాన అప్పారావు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అన్నీ స్థానాల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా కష్టపడి పనిచేసి పార్టీనీ గెలిపించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో వైసిపి నాయకులు జల్లి బాబులు, దడేలా రమేష్, ఫోరం నాయకులు ముసిలినాయుడు, అచ్యుత్, ఎంపీటీసీ సుకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర విద్యా ప్రదాత నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విద్యను అత్యంత కీలకమైన అంశంగా భావించి, అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో చిలకలూరిపేట జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మంత్రి లోకేష్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

**విద్యావ్యవస్థలో నూతన ఒరవడి**

గత కొద్ది కాలంగా లోకేష్ విద్యాశాఖలో ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. మౌలిక సదుపాయాల కల్పన నుంచి డిజిటల్ విద్య వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు పక్క రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూసేలా చేశాయి. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడం. చదువు పూర్తయ్యేలోపే విద్యార్థులకు ఉపాధి దొరికేలా స్కిల్ డెవలప్?మెంట్ ప్రోగ్రామ్స్ అమలు చేయడం.తరగతి గదుల్లో స్మార్ట్ బోర్డులు, టాబ్లెట్ల పంపిణీ ద్వారా విద్యాబోధనను సరళీకృతం చేయడం.

**యువతకు స్ఫూర్తిప్రదాత...!**

చరణ్ తేజ మాట్లాడుతూ, "లోకేష్ కేవలం మంత్రిగా మాత్రమే కాకుండా, లక్షలాది మంది యువతకు రోల్ మోడల్?గా నిలుస్తున్నారు. ఆయన దార్శనికత వల్లే మన రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే సత్తాను సాధిస్తున్నారు. జనసేన మరియు తెలుగుదేశం పార్టీల కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ఆయన అందిస్తున్న సేవలు అమోఘం," అని కొనియాడారు.మండలనేని చరణ్ తేజ చిలకలూరిపేట జనసేన కార్యకర్తలు మరియు నాయకుల తరపున లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును వెలిగించే విద్యా దీపాన్ని ఆయన నిరంతరం వెలిగిస్తూనే ఉండాలని వారు కోరుకున్నారు.

## గురు రత్న అవార్డుకు జువాలజీ అధ్యాపకుడు అంకుశీ రెడ్డి శ్రీనివాస్ ఎంపిక

అభినందనలు తెలిపిన అధ్యాపకులు విద్యార్థులు



**గొలుగొండ అనకాపల్లి జిల్లా జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కృష్ణ దేవి పేట ప్రభుత్వ ఇంటర్ కళాశాల జువాలజీ అధ్యాపకులు అంకంరెడ్డి శ్రీనివాసు కు గురు రత్న అవార్డుకు ఎంపిక అయ్యారు. చెన్నైలో ఏ ఎం ఈ టి విశ్వవిద్యాలయం డాక్టర్ కె రామచంద్రన్ మారి టైం ఫౌండేషన్ సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించాయి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల స్థాయిలో పోటీలో బెస్ట్ టీచర్ ఆఫ్ ది ఇయర్ కేటగిరీలో ఈ ఘనత సాధించారు. ఈ పురస్కారానికి గాను శ్రీనివాసరావుకు ప్రశంసా పత్రం మెడల్ తో పాటు నగదు బహుమతిని అందజేశారు ఈ నెల 25వ తేదీన చెన్నైలోని ఏఎంఈటి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగే భారీ విద్యా సదస్సు అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో పురస్కారాన్ని శ్రీనివాసరావు అందుకోనున్నారు 2004 సంవత్సరం నుండి ఉత్తమ బోధన పద్ధతిలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ పరిశోధన రంగంలోని జంతుశాస్త్ర లో ఆయన చేస్తున్న పరిశోధనలు విద్యా సేవలకు గాను ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు తోటి అధ్యాపకులకు విద్యార్థులకు విద్యావేత్తలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

## అంబరాన్ని అంటిన లోకేష్ పుట్టినరోజు వేడుకలు

టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సేవే పరమావధిగా రాష్ట్ర పురోభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న యువ నేత రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని మండల టిడిపి పార్టీ మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి అన్నారు శుక్రవారం మండలంలో డవునూరు లో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు బోనశీ గి సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోనంగి సత్యవతి ప్రసంగిస్తూ సాంకేతకతో యువత భవిష్యత్తును విజ్ఞానంతో విద్యార్థులకు బాటలు వేసి తీర్చిదిద్దుతున్న తండ్రికి తగ్గ తనయుడు యువనేత నారా లోకేష్ సేవలు అభినందనీయమని ఆమె అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకొని సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ వెన్నంటే ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకల దేవి యువ నాయకులు సురేష్ పట్నాయక్, ఆదిలక్ష్మి భద్రమ్మ శ్రీను రాజులమ్మ జోగారావు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కేసీ కెనాల్ నీరు నిలిపివేతకు రైతుల ఆందోళన -- మల్యాల పంప్ హౌస్ వద్ద నిరసన..



**నందికొట్కూరు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంప్ హౌస్ వద్ద మల్యాల, శాతనకోట గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం నీరు వదలాలంటూ నిరసన వ్యక్తం చేశారు. కేసీ కెనాల్?కు ఉన్నట్టుండి అధికారులు నీటిని నిలిపివేయడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నీటిని నిలిపివేయడం వల్ల చేతికొచ్చిన పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. అప్పులు తెచ్చుకొని పంటలు సాగు చేశామని, ప్రస్తుతం నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కేసీ కెనాల్?కు నీరు వదిలి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. నీరు ఇవ్వని పక్షంలో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తున్న పత్తికొండ (రాంపురం) అశోక్.



**తుగ్గలి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాంపురం అశోక్ అలియాస్ పత్తికొండ అశోక్ వాళ్ళ తాత ముత్తాతలు పత్తికొండ నుంచి వచ్చి రాంపురంలో నివసిస్తున్నారు. అందుకు వాళ్లని పత్తికొండ వాళ్ళు అని పిలవబడుతుంది. కానీ ఇప్పుడు పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు అనుచరుడుగా ఉంటూ ముద్రపడినారు. గత పత్తికొండ టిడిపి ఇన్చార్జిగా శ్యామ్ బాబు ఉన్నప్పుడు నుంచి 11సంవత్సరాలుగా శ్యామ్ బాబు కార్యక్రమాలలో అనుచరుడుగా పనిచేసుకుంటూ ముందుకు వస్తున్నాడు. శ్యామ్ బాబు ఆశీస్సులతో ఎదుగుతాడని కొంతమంది ఓర్వలేక ఎన్నో ఇబ్బందులు గురి చేశారు. కూడా వేయడం జరిగింది. అప్పుడు కూడా శ్యామ్ బాబు అండగా నిలిచారు. మరి అడుగడుగునా అండగా నిలిచినా పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ బాబు్ను వచ్చే స్థానిక ఎలక్షన్ లో ఏద్దైన్న పదవి ఇస్తారా లేదా తుగ్గలి మండల వీడుగా ఇస్తారా అనేది ఇక్కడ ప్రజలు గుసగుసలాడుతున్నారు ఏదేమైనా వచ్చే ఎలక్షన్లో వరకు వేచి చూడాలి.

## జగ్గంపేటలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు

వచ్చే జయంతి నాటికి నేతాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో ఆవిష్కరిస్తామని వెల్లడి



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సుభాష్ వీధిలో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు ఆ వీధి ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, డాక్టర్ బచ్చు ప్రసాద్, అడ్వకేట్ దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు స్వీట్స్ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నేతాజీ జయంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో ఆవిష్కరిస్తామని వెల్లడించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 23న జగ్గంపేటలో ఘనంగా నిర్వహిస్తున్నామని దీనిని భారత ప్రభుత్వం 'పరాక్రమ్ దివస్' (శౌర్య దినోత్సవం)గా పాటిస్తుంది. ఈ సందర్భంగా దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నామని ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీ గానే కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బుజ్జి, కొత్త నాగు వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, బోండా శ్రీను, బోండా కాశీ, సాదు నాగేశ్వరరావు, కంచర్ల గోపి, సమయమంతుల వెంకటేశ్వరరావు, కిరాణా కొట్టు దారా శ్రీను సుభాష్ వీధి పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

ముఖ్యఅతిథిగా ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని..



**నందికొట్కూరు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం నందు టిడిపి లీగల్ సెల్ మరియు లోకేష్ బాబు అభిమానులు ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని పాల్గొని జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్ కు అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి,విద్యాశాఖ మంత్రి,నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం యువగలం పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు విని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకు అందజేయడం జరిగింది అని అన్నారు. అలానే రాష్ట్ర అభివృద్ధి కోసం కూడా పెట్టుబడులను తీసుకొని వచ్చి రాష్ట్ర అభివృద్ధి కోసం కూడా నిరంతరము పాటుపడుతున్న వ్యక్తి మన లోకేష్ బాబు కావున భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా మనము చూడాలి అని ఆయన ఆకాంక్షించారు. మంచి నాయకుడు లోకేష్ బాబు అంటూ ఆయన కొనియాడాడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర న్యాయవాదుల సంఘం కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ విద్య సంక్షేమం మౌలిక సదుపాయాల సంస్థ రాష్ట్ర డైరెక్టర్ జిల్లా కోర్టు పిపి రంగారావు కుమార్, మాదేశ్ శేషన్న,రాజేష్,తిరుపతయ్య,శేఖర్ బి. కె, నాగరాజ్, రామకృష్ణ, మరికొద్ది మంది న్యాయవాదులు పాల్గొని నారా లోకేష్ బాబుకు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది.

## యువకుని వేధింపులు తట్టుకోలేక మహిళ ఆత్మహత్యాయత్నం



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మహిళలను నిరంతరం ఫోన్ ద్వారా అశ్లీలంగా పోస్ట్ లు పెట్టి మానసికంగా వేధిస్తున్న యువకుడి వేధింపులు తట్టుకోలేక గ్రామోక్సిన్ గడ్డి మందును తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది మరిన్ని వివరాలలోకి వెళ్తే బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలంలోని పెద్దలంక గ్రామానికి చెందిన ఆలూరి మౌనిక అనే మహిళను అదే గ్రామానికి చెందిన ఆలూరి ఆకాష్ అనే యువకుడు వదిన వరుసగా ఉన్న మౌనిక ను గత కొన్ని నెలలుగా వేధిస్తున్నాడు. ఈ విషయంపై గత నాలుగు నెలల క్రితం ఆమె పోలీస్ స్టేషన్ను ఆశ్రయించగా పోలీసులు అతనిని పిలిపించి అతనిపై కేసు బైండవర్ చేసారు. అయినప్పటికీ అంతటితో ఆగని ఆకాష్ ఆమెకు మెసేజ్ లు పెట్టటం,మౌనిక కు సంబంధించిన మార్కుల లిస్టు ఆకాష్ వద్ద ఉండటంతో దానిని తిరిగి ఇవ్వటానికి ఆమె పై శారీరకంగా, మానసికంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు.ఈ విషయాన్ని గ్రామం లో కొందరు పెద్ద మనుషులకు చెప్పినా పట్టించుకోలేదని బాధితురాలు వాపోయింది.దీంతో ఆమె మరోమారు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చింది.ఆకాష్ ను పిలిపించి మాట్లాడుతానని చెప్పిన ఎస్ ఐ కూడా పట్టించుకోక పోవటంతో ఆకాష్ ఆగడాలు పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.నీ వల్ల నాకపురం పోతుంది అని చెప్పినా వినకుండా వేదింపులు కొనసాగిస్తుండటంతో మనస్థాపానికి గురై ఆత్మ హత్యా యత్నానికి పూనుకున్నానని బాధితురాలు వాపోయింది.ప్రస్తుతం ఆమె రేపల్లె ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతుంది. కొన్ని రోజులు గడిస్తే గానీ చెప్పలేమని వైద్యులు చెప్పినట్లు ఆమె కుటుంబ సభ్యులు వివరించారు

అఖండ భూమి

శనివారం 24-01-2026

# అంబరాన్ని అంటిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## పుల్లలచెరువు గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ రామారావు



**పుల్లల చెరువు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విద్యను అత్యంత కీలకమైన అంశంగా భావించి, అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో పుల్లలచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ తెలుగు గ్రామ యువత అధ్యక్షులు మేడికొండ రామారావు మంత్రి లోకేష్ కు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ రామారావు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా లోకేష్ విద్యాశాఖలో ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. మౌలిక సదుపాయాల కల్పన నుంచి డిజిటల్ విద్య వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు పక్క రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూసేలా చేశాయి. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడం. చదువు పూర్తయ్యేలోపే విద్యార్థులకు ఉపాధి దొరికేలా స్కిల్ డెవలప్?మెంట్ ప్రోగ్రామ్స్ అమలు చేయడం.తరగతి గదుల్లో స్మార్ట్ బోర్డులు, టాబ్లెట్ల పంపిణీ ద్వారా విద్యాబోధనను సరళీకృతం చేయడం.

**యువతకు స్ఫూర్తిప్రదాత...! లోకేష్**

లోకేష్ కేవలం మంత్రిగా మాత్రమే కాకుండా, లక్షలాది మంది యువతకు రోల్ మోడల్?గా నిలుస్తున్నారు. ఆయన దార్శనికత వల్లే మన రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే సత్తాను సాధిస్తున్నారు. జనసేన మరియు తెలుగుదేశం పార్టీల కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ఆయన అందిస్తున్న సేవలు అమోఘం," అని కొనియాడారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ రామారావు, కాయకోకుల వీరాంజి, బడిపాటి టైటాన్, తరపున లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును వెలిగించే విద్యా దీపాన్ని ఆయన నిరంతరం వెలిగిస్తూనే ఉండాలని వారు కోరుకున్నారు.

# రాజవొమ్మంగిలో నాన్ ట్రైబల్స్ కబ్జాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు తక్షణ చర్యలు తీసుకోవాలి





**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాజవొమ్మంగి మండలంలో నాన్?ట్రైబల్స్ కబ్జాలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ, ఆదివాసీ భూములపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం రాజవొమ్మంగి మండలాన్ని పర్యటించి, అమీనాబాద్ పంచాయతీ పరిధిలో నాన్?ట్రైబల్స్ అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ భూములను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను బయట ప్రాంతాల నుంచి వలస వచ్చిన నాన్?ట్రైబల్స్ అక్రమంగా కబ్జా చేసి, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వాటిని ఇతరులకు అమ్మడం, కౌలుకు ఇవ్వడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్?గా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి భూసేకరణ చేయడం ద్వారా ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని, అదే సమయంలో నాన్?ట్రైబల్స్ కబ్జాలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవడానికి స్థానిక అధికారులు ఎందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపడం లేదని ఆయన ప్రశ్నించారు. నాన్?ట్రైబల్స్ ఆధీనంలో విస్తారమైన భూములు ఉన్న విషయం స్థానిక అధికారులకు తెలిసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలు, ఏజెన్సీ చట్టాల ప్రకారం అక్రమ కబ్జాలపై చర్యలు చేపట్టి భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు అన్నిక శ్రీను, కలింకోట శ్రీను, బుల్లిరెడ్డి, సీమల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం మహాభాగ్యమని డాక్టర్ అన్నా మణికంఠ సురేష్, డాక్టర్ అన్నా మృదుల తేజస్వి

## ఆదివారం పుల్లలచెరువు మండలంలో మెడికల్ క్యాంప్

**పుల్లల చెరువు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో వినుకొండలోని సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్?ను ఈ ఆదివారం పుల్లలచెరువు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. పుల్లలచెరువు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న సాధన హై స్కూల్ ప్రాంగణంలో 25/01/2026 ఆదివారం ఈ వైద్య శిబిరం జరగనుంది. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ అన్నా మణికంఠ సురేష్, డాక్టర్ అన్నా మృదుల తేజస్వి పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్?లో కిడ్నీ వ్యాధులు, మెటర్నిటీ సేవలు, లాప్రోస్కోపీ శస్త్రచికిత్సలు, సంతాన సమస్యలపై చికిత్సలు, జనరల్ సర్జరీ వంటి సూపర్ స్పెషాలిటీ విభాగాలకు సంబంధించిన నిపుణుల వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి ప్రాథమిక పరీక్షలతో పాటు వ్యాధులపై అవగాహన కల్పించి,



తదుపరి చికిత్సలపై సమగ్ర సూచనలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లి అధిక ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఉందని, అలాంటి ఇబ్బందులను తగ్గించేందుకే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యులు డాక్టర్ అన్నా మణికంఠ సురేష్, డాక్టర్ అన్నా మృదుల తేజస్వి తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నా మణికంఠ సురేష్, డాక్టర్ అన్నా మృదుల తేజస్వి మాట్లాడుతూ, పుల్లలచెరువు



మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మహిళలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా ఈ ఉచిత మెడికల్ క్యాంప్?కు హాజరుకావాలని సూచించారు.అలాగే సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కారంపూడి రోడ్, కరెంట్ ఆఫీస్ సమీపంలో, వినుకొండలో ప్రజలకు నిరంతరం నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోందని వారు తెలిపారు.గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా చేపట్టిన ఈ ఉచిత సురేష్ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ పుల్లలచెరువు మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా నిలవనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# హెచ్ సి స్వామికి ఏఎస గా పదోన్నతి.



**ఆలమూరు, జనవరి 23(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న డిఎస్ స్వామి కి ఏఎస? గా పదోన్నతి లభించింది. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న హెచ్సీలకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో స్వామికి ఏఎస?గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్వామి గత కొద్దికాలంగా రావులపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఏఎస?గా పదోన్నతి పొందిన డిఎస్ స్వామిని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆలమూరు ఎస్సై జి నరేష్ తో పాటు పలువురు సిబ్బంది అభినందించారు.

# బీసీ హాస్టల్ ను అకస్మకతనికి చేసిన ఎంపీడీవో మరియదాసు





**పుల్లల చెరువు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు లోని ఎంపీడీవో మరియదాస్ బాధ్యతలు నిర్వహిస్తూ మండలంలోని బిసి హాస్టల్ ను శుక్రవారం ఉదయం 7 గంటలకి సందర్శించిరు. తనిఖీల్లో భాగంగా10వ తరగతి పిల్లల హాజరు, 100 డేస్ ప్లాన్ గురించి అవగాహనా కల్పించటమైనది. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థినిని అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులు తమ లక్ష్యాల సాధన కోసం నిబద్ధతతో చదవాలని, మెరుగైన ఫలితాలు సాధించాలని ఎంపీడీవో మరియదాస్ సూచించారు.. రికార్డులను పరిశీలించి, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు. అభివృద్ధి కార్యక్రమా ల అమలుపై సమీక్ష నిర్వహించారు. రాబోయే పదవ తరగతి ఎగ్జామ్స్ లో మంచి మార్కులు సాధించాలని ఆయన ప్రత్యేకంగా విద్యార్థుల తోటి మాట్లాడి ప్రోత్సహించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరగడం హర్షణీయమన్నారు.పట్టుదలకు, అధ్యాపకుల శ్రమకు , ఫలితంగా ఫస్ట్ క్లాస్ లో పాస్ అవ్వాలని పేర్కొన్నారు. అలాగే ఉదయం అల్పాహారం మెనూ ప్రకారం పాలు, గుడ్డు, రాగి జావా, స్నాక్స్, చిక్కీలు, ఇలా క్రమం తప్పకుండా అన్ని పెడుతున్నారా అని విద్యార్థులని అడిగి అల్పాహారం రుచికరముగా ఉండాలని సిబ్బందికి సూచించట మైనది. అలాగే అల్పాహారము రుచికరంగా ఉందా లేదా అని విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం పెట్టాలని మేను ప్రకారము క్రమం తప్పకుండా విద్యార్థులకి భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.. ఈ సంభాషణలో వార్డెన్ , వెల్ఫేర్ పాల్గొన్నారు...

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి ఎం. శివ నాగిరెడ్డి,తాడిపత్రి వారు ఈ పథకానికి విరాళం గా రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.శివప్రసాదుకు అందజేయడం జరిగింది.దాతకుతగురశీదు, ప్రసాదాలు,శేషవస్త్రంఅందజేయబడ్డాయి.

# కొలను భారతి క్షేత్రంలో వసంత పంచమి మహోత్సవం కార్యక్రమం శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ











**కొలనుభారతి, శ్రీశైలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కొలనుభారతిక్షేత్రంలో వసంత పంచమి మహోత్సవ కార్యక్రమంలో శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలులిసమర్పించిన లినందికొట్కూరు శాసనసభ సభ్యులు గిత్త జయసూర్య , శ్రీశైల దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, య ,తెదేపా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి దంపతులు ,ధర్మకర్తల మండలి సభ్యులు గుండ్ల గంగమ్మ, చలివేరు కాశీనాథ్, చిట్టిబొట్ల భరద్వాజ శర్మ , రేఖ గౌడ్ , ఈ ఈ, నరసింహారెడ్డి, వసంత పంచమి కార్యక్రమ ప్రత్యేక అధికారి ఫణీంద్ర ప్రసాద్, ఏ ఈ ఓ, హరిదాసు, ఏ ఈ ఓ, సతీష్ మాలిక్ , సహాయ ప్రజాసంబంధాల అధికారి డా. శివారెడ్డి , దివాకర్ రెడ్డి, కార్తీక్ మరియు భక్తులు పాల్గొన్నారు

# కర్లపాలెం తహశీల్దార్ గా కె.శ్రీదేవి బాధ్యతలు స్వీకారం



**కర్లపాలెం రిపోర్టర్ వినయ్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండల తహశీల్దార్ గా కె.శ్రీదేవి ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు కర్లపాలెం డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేస్తున్న శ్రీదేవికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ శ్రేదేవిని తహశీల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారుఈ నేపథ్యంలో కర్లపాలెం తసీల్దార్ గా పనిచేస్తూ బదిలీ పై వెళ్లిన షాకిర్ పాషా శ్రీదేవికి తహశీల్దార్ బాధ్యతలను అప్పగించారు తసీల్దార్ గా బాధ్యతలు తీసుకొన్న శ్రీదేవి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు కర్లపాలెం మండలంలో పనులు పెండింగ్ లేకుండా చేయాలని తహశీల్దార్ ను ఆదేశించారు. వీరి వెంట ఆర్ ఐ మాధవ్ కిరణ్ అన్నారు

# పినపళ్ల గ్రామంలో ఆధ్యాత్మిక శోభ,ఘనంగా నిర్వహించిన అయోధ్య రామ మందిర్ తృతీయ వార్షికోత్సవం వేడుకలు



**ఆలమూరు,జనవరి 23(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు మండలంలోని పినపళ్ల గ్రామంలో అయోధ్య రామ మందిరం తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని పార్టీలకతీతంగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు మధ్య సర్పంచ్ సంగీత సుభాష్ నేతృత్వంలో ఎ.ఎం. స్వామి ఆధ్వర్యంలో చిన్నారుల శ్రీ రామ పట్టాభిషేకం వేషధారణలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమత సంబంధం లేకుండా ప్రపంచంలోనే అన్ని మతాలవారు శ్రీరామ భక్తులుగా ఉండడం అందరికీ తెలిసిన విషయమే అయితే చాలాకాలం నుంచి ఎన్నో పోరాటాలు చేసి అయోధ్యలో రామ మందిరం నిర్మించుకోవడం చాలా గొప్ప వరమని దీనికి కృషి చేసిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రామమందిరం మూడు సంవత్సరాల పూర్తి చేసుకున్నందున భద్రాచల శ్రీరామ పట్టాభిషేక తలపించే విధంగా వేషధారణల వేసిన చిన్నారుల అభినందనలు తెలియజేశారు. ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగా ఈ అయోధ్య రామ మందిరం నిర్మించడం జరిగింది అని వారిని స్మరించుకొని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చామకూరి శ్రీను వక్కపట్ల లక్ష్మణరావు పెద్దిరెడ్డి పట్టాభి, హరే శ్రీనివాస భజన భక్తమండలి ,కోలాట భజన భక్త మండలి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానానికి,బంగారు తాళి బొట్లు సమర్పణ,



**శ్రీశైలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,చెన్నుపాటి తిరుపతిరావు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా వారు 78,గ్రాములతో తయారు చేయించిన బంగారు తాళిబొట్లను దేవస్థానమునకు సమర్పించారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు తాళిబొట్లను పర్యవేక్షకులు జి. రవికుమార్, సంబంధిత సిబ్బందికి అందజేయడం జరిగింది. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది

# ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో ఘనంగా యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**ప్రత్తిపాడు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు శంఖవరం మండలం కత్తిపూడి టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.టీడీపీ శ్రేణుల సమక్షంలో బర్త్ డే కేకును కట్ చేసి యువనేత నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కత్తిపూడిలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు.కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే విధంగా భగవంతుడు ఆయనకు ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు,కంచిబోయిన శ్రీను,టీడీపీ నాయకులు కేళంగి జన,నక్కా శ్రీను,రౌతు శివ,జ్యోతుల శివ,గాబు శివ,మచ్చా గంగరాజు, కొయ్యా రమణ,నాయుడు బుజ్జి,పిర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఒమ్మంగి శ్రీ భారతిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## 410 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం-సుంకర వీరబాబు






**ప్రత్తిపాడు, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మొత్తం 410 మంది చిన్నారులు సామూహిక అక్షరాభ్యాస మహోత్సవంలో పాల్గొన్నట్లు శ్రీ భారతి విద్యా సంస్థల కరెస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో అధినేత సుంకర వీరబాబు ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా పరిసర గ్రామాల నుండి విచ్చేసిన చిన్నారులు,తల్లిదండ్రులచే వేద పండితులు మంత్రోచ్ఛరణతో శ్రీ లక్ష్మీ గణపతి హోమం,సరస్వతి పూజ జరిపించి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా సుంకర వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీ సరస్వతి దేవి అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని గత 10 సంవత్సరాలగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో శ్రీ భారతి ముందు వరుసలో ఉండడంతోనే నేడు అధిక సంఖ్యలో చిన్నారుల అక్షరాభ్యాసాలు జరిగాయని ఆయన తెలిపారు.

# బాల్యవివాహాల పూర్తిగా నిర్మూలించాలి.



**జి.మాడుగుల, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని జిమడుగుల ఎంపీపీ అప్పలరాజు తెలిపారు. శుక్రవారం జిమడుగుల మండల పరిషత్ కార్యాలయంలో సిడిపిఓ కే.బి. చంద్ర మణిదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, బాల్యవివాహాలు జరగకుండా ఉండాలంటే పాఠశాల మానేసిన (డ్రాప్?అవుట్) పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రధాన మార్గమని అన్నారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మాతా--శిశు మరణాలు పెరిగే ప్రమాదం ఉందని వివరించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు జరగడం వల్ల చదువు మధ్యలోనే ఆగిపోతుందని, కుటుంబాలపై ఆర్థిక-సామాజిక భారం పెరుగుతుందని తెలిపారు. అందువల్ల బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు సమాచారం తెలిసిన వెంటనే 1098కు కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. బాల్యవివాహాల నివారణ ద్వారా సమాజం ఆరోగ్యంగా, అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాబురావు, సర్పంచ్ రాంబాబు, ఈవోపీఆర్డీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఏఎస్సై, ఎం.మత్స్యరాజు, మండలంలోని 17 పంచాయతీల అర్చకులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, 17 పంచాయతీల అర్చకులు, పలు శాఖల అధికారులు పాల్గొని బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కల్పించారు.

అఖండ భూమి

శనివారం 24-01-2026

## తామరపల్లి బూరుగుబందాలో 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమం

### పారిశుధ్యం, ఆరోగ్యంపై అవగాహన







**రంపచోడవరం, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ ఏం.బూరుగుబందా గ్రామంలో 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం పాల్గొని గ్రామంలో పారిశుధ్యం, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి, దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్?తో పాటు యాంటీ లార్వా మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలు మరియు గర్భిణీలకు అందాల్సిన సరుకులు సమయానికి కేంద్రానికి చేరుతున్నాయా లేదా అని వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు ప్రతిరోజూ గుడ్డు, పాలు అందిస్తున్నారా అని నేరుగా పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అర్థమయ్యేలా ఒకటి రెండు సార్లు వివరించి బోధించే విధంగా ఉండాలని అంగన్వాడీ టీచర్?కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొన్ని వీధి దీపాలు పనిచేయడం లేదని, కొన్ని బోర్లు దెబ్బతిన్నాయని తెలియజేయగా, వాటిని త్వరలోనే పనిచేసేలా చర్యలు తీసుకుంటానని వంశి కుంజం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కామరాజు, పీసా కార్యదర్శి వెంకన్నదొర, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్?ఎం పద్మ సుహాసిని, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో MSR ఆఫీస్ నందు ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, ధర్మవరం సుబ్బారెడ్డి యువసేన తో కలిసి డోన్ పట్టణంలో? వేంకటేశ్వరస్వామి గుడి నందు లోకేష్ గారి పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ... నారా లోకేష్ , నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, మీ కృషి, చొరవతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో వేగంగా పురోగమిస్తోందని. మీకు వేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలు, ఆంధ్రప్రదేశ్ ప్రజల సేవకు మీరు చేసే ప్రయత్నాలలో గొప్ప విజయాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. అదేవిధంగా మీ= ఆఫీస్ నందు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర బెస్తా సంక్షేమ, అభివృద్ధి చైర్మన్ మల్లికార్జున మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండాది పీటర్ మాదిగకు ఘన సన్మానం



**యర్రగొండపాలెం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మార్కాపురం నూతన జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మండాది పీటర్ మాదిగను యర్రగొండపాలెం ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువలు,పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఒక బలమైన నాయకుడిగా ఎస్సి రిజర్వేషన్లు,హక్కుల కోసం పోరాడుతూ మాదిగల ప్రతి సమస్యలో ముందు ఉంటూ వారికి అండగా నిలుస్తారని అన్నారు.అనంతరం పీటర్ మాదిగ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మాదిగలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.మాదిగలు సమాజం పట్ల అవగాహనా కలిగి తమకు రావలసిన హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని అన్నారు.ఈ నెల 28న మార్కాపురం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో జరగనున్న మాదిగల సదస్సుకు మాదిగ నాయకులు,ఉద్యోగులు,ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సింగా ప్రసాద్,సన్నెపోగు సుందర్ రాజు,పల్లె జాన్,చెదూరి సుబ్బయ్య, పల్లెపోగు జాషువా,ముటుకురి రాజ్ కుమార్,చిరదల నాసర్ బాబు,చాట్ల రమేష్,ముండ్ల రమేష్,దుగ్గే పిచ్చయ్య పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన డోన్ ఎమ్మెల్యే





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని స్వీపర్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి, విద్యా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్న వయసులోనే విద్యపై ఆసక్తి పెంపొందించడం ద్వారా సమాజ భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పిల్లవాడు చదువులో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.

## గిరిజన మహిళలకు ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు గంగవరంలో గిరి కిరణం బ్రాంచ్ ప్రారంభం





**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం గిరిజన ప్రాంతాల్లో మహిళలకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి, వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా గిరి కిరణం ఆగ్రో ఫారెస్ట్ ఫౌండేషన్ పనిచేస్తోందని సంస్థ చైర్మన్ వెంకటరమణ, గిరి కిరణం ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అచ్చుత రత్నం (బేబి) తెలిపారు. శుక్రవారం గంగవరంలో గిరి కిరణం ఆగ్రో ఫారెస్ట్ ఫౌండేషన్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ లక్ష్యాలు, చేపట్టనున్న కార్యక్రమాలపై వారు వివరించారు. గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, తాగునీటి వసతుల అభివృద్ధి దిశగా సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను ఎంపీడీవో లక్ష్మణరావు, రంపచోడవరం జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, ఎంపీపీ బంధం శ్రీదేవి, మారేడుమిల్లి ఎంపీపీ సార్ల లలితకుమారి, గంగవరం వైస్ ఎంపీపీ గంగాదేవి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గిరి కిరణం సేవా సంస్థ చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మావతి, సర్పంచులు,యం పి డి ఓ లక్ష్మణ్ రావు రమణమ్మ, లీలావతి, తమన్నదొర, శివదొర, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ పి.రామకృష్ణదొర తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అతిథులను సంస్థ తరఫున ఘనంగా సన్మానించారు.

# తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్

యువతరానికి, తెలుగుదేశం పార్టీకి ఆశాజ్యోతి నారా లోకేష్....

తన పనితీరుతో ప్రధాని మోడీ ప్రశంసలు అందుకున్న యువ నాయకుడు లోకేష్...

నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు...



**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు, యువ మంత్రి నారా లోకేష్ భవిష్యత్తులో నారా చంద్రబాబు నాయుడు తరహాలో విజనరీ నాయకునిగా, ప్రజా నేతగా, ఉజ్వలమైన భవిష్యత్తుతో మరిన్ని ఉన్నత రాజకీయ శిఖరాలు అధిరోహిస్తారని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించి, రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో సంక్షేమ పథకాల అమలు కోసం నారా లోకేష్ సూచించిన డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) విధానాన్నే నేడు దేశమంతా అనుసరిస్తోందని మోహనరావు గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అటువంటి విధానాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చాక ప్రత్యర్థుల నుంచి అనేక రకాల దుష్ప్రచారాలను, విమర్శలను ఎదుర్కొన్నారని, అయినా అమేయమైన ధైర్యంతో ముందుకు సాగి గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. 2014- 19 మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆ శాఖకే వన్నె తెచ్చేలా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, ఎల?డీ దీపాలు ఏర్పాటు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలతో జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు స్వీకరించడం మనం చూసామన్నారు. 2019 తరువాత జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తూ, తెలుగుదేశం పార్టీని మనుగడ లేకుండా చేయాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీపై దాడి చేస్తూ, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తూ పాలన సాగించిన కాలంలో నారా లోకేష్ సాహసోపేతంగా వాటన్నిటిని ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలబడ్డారన్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర చెయ్యకుండా వ్యాన్లు, మైకులు సీజ్ చేయడం, వాలంటీర్లను అరెస్టు చేయడం వంటి ఎన్నో దుర్మార్గాలు నాడు జగన్ చేసినా ధీటుగా ఎదుర్కొని, ప్రజల్లోకి వెళ్లారని, ఇదే సమయంలో చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేస్తే పాదయాత్రను తాత్కాలికంగా ఆపివేసి ఆయనకు,పార్టీకి అండగా నిలిచి మరలా చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పాదయాత్ర పూర్తి చేశారన్నారు. ఈ విధంగా ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని పట్టు వదలని విక్రమార్కుడిలా 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి 39 సంవత్సరాలు అయిందని, అటువంటి నియోజకవర్గంలో 2019లో నారా లోకేష్ పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, అయినా పట్టు వదలకుండా ఎక్కడ ఓడిపోయానో అక్కడే గెలవాలని ఆ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ ఆ నియోజకవర్గాన్ని కంచుకోటలా మార్చుకుని 91వేల ఓట్లతో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో నారా లోకేష్ గెలిచారని కొనియాడారు. సాధారణంగా మంత్రిత్వ శాఖల్లో బరువు బాధ్యతలతో కూడుకున్న విద్యాశాఖను తీసుకోవడానికి ఎవరు ముందుకు రారని అయితే నారా లోకేష్ ఆ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నారన్నారు. మెగా డీఎస్సీతో 16,500 మంది ఉపాధ్యాయులను నియమించారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మొదలైన పథకాలతో విద్యా వ్యవస్థను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.ప్రస్తుతం కూడా ఆయన దావోస్ పర్యటనలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా విద్యాశాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

శ్రీ ప్రజ్ఞ స్కూల్లో విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన జ్యోతుల నవీన్

**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల కు ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం శ్రీ ప్రజ్ఞా స్కూల్లో విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేసి విద్యార్థుల నడుమ లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థలో నూతన మార్పులు తీసుకురావటమే కాకుండా ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం అందిస్తూ తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ పనితీరు రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తుందని ఆయన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ విదేశాలు తిరిగి పెట్టుబడి దారులను ఆకర్షిస్తూ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన అన్ని సంక్షేమ కార్యక్రమాల్ని తీసుకొస్తున్నారని అటువంటి యువ నాయకుడి నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీల మహేష్, రాయి సాయి, నాండ్ల చిరంజీవి, పాలు బాబు, కోడూరి రమేష్, నలమాటి ఆనంద్, సాంబత్తుల చంద్రశేఖర్, నాగిరెడ్డి అనిల్, వాకా రెడ్డి, హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**ప్రత్తిపాడు, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సరస్వతి పూజ మరియు సామూహిక అక్షరభ్యాస మహోత్సవం అంగరంగ వైభవంగా,సాంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు.మండలంలో ఉన్న పరిసర గ్రామాల చిన్నారులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది పాల్గొని అక్షరాభ్యాసం చేశారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ దాసం వరలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ ఈ విశిష్ట పర్వదినాన అక్షరభ్యాసం చేయించుకున్న చిన్నారుల్లో జ్ఞాపకశక్తి,ధారణాశక్తులు పెంపొంది మేధాశక్తితో చక్కటి విద్యావంతులు కాగలరన్నారు.అలాగే పబ్లిక్ పరీక్షలకు వెళ్లే 10వ తరగతి చిన్నారులకు,9 వ తరగతి చదివే చిన్నారులు పరీక్షలకు కావాల్సిన కిట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఏఓ నాగేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్వామి,శ్రీనివాస్,రాజా,నందిబాబు పాల్గొన్నారు

## రామవరంలో ఘనంగా సత్య సాయి బాబా వారి ఆలయ 40వ వార్షికోత్సవ వేడుకలు బాబా వారి శతజయంతి వేడుకలు

3000 మందికి మహాఅన్నదాన కార్యక్రమం





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రామవరం గ్రామంలో సత్యసాయిబాబా వారి 40వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ఆయన 100వ జన్మదినం కావడంతో సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకలు కూడా నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తనతో ప్రారంభమై సత్య సాయి బాబా వారి జండా ఆవిష్కరణ, చిత్రపటం ఊరేగింపు, పిల్లలకు మిఠాయి పంపిణీ, పేదలకు వస్త్ర దానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవా సంఘం సభ్యులు గట్టి0 సుబ్బారావు మాట్లాడుతూ రామవరం గ్రామంలో సత్యసాయి సేవా సమితి ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు అయిందని ఈ 40 సంవత్సరాల నుంచి బాబా వారి ఆశీస్సులతో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఈ సంవత్సరం బాబా వారి శతకం కూడా నిర్వహించుకోవడం భక్తులు సహకారంతో వేలాదిమందికి అన్నదానం కూడా నిర్వహించమని ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది భక్తులు హాజరయ్యారని ఆయన తెలియజేశారు.

## యల్లమిల్లి టిడిపి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** యల్లమిల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) ఆధ్వర్యంలో విద్యాశాఖ,మానవ వనరుల అభివృద్ధి,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ చిత్రపటం ఏర్పాటు చేసి చిత్రపటం ముందు కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. తెలుగు ప్రజల ఆశాజ్యోతి, యువకుల కు ఆదర్శ నేత నారా లోకేష్ అని ఆయన తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడుపుతున్నారని వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత పూర్వ బుద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది పూడి వీర వెంకట సత్యనారాయణ, మాదిరెడ్డి కృష్ణార్జున, దేవిశెట్టి బాబ్జి, చీకట్ల నాగరాజు, చీకట్లో సత్తిబాబు అధిక సంఖ్యలో యల్లమిల్లిటిడిపి నేతలు పాల్గొన్నారు.

## పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పేదలకు నిత్యవసర వస్తువులు, నూతన వస్త్రాలు పంపిణీ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి, మానవ వనరుల శాఖ మంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి పలు సామాజిక కార్యక్రమాలు చేశారు. అందులో భాగంగా పలు కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, పేదలకు వస్త్ర దానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేస్తున్న అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు స్ఫూర్తిగా తీసుకుని ఈరోజు మా యువ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దిక్సూచిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మా యువ నాయకులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని తండ్రికి తగిన రాజకీయ వారసుడుగా దూరదృష్టి విజన్ ఉన్న సమర్థత, నిజాయితీ గల నేతగా నారా లోకేష్ ప్రజాభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవజంతు కళ్యాణ్ ది వాస్ సంక్షేమం పై విధ్యార్థులు, రైతులకు అవగాహన.

పశు వైద్యాధికారి కె.రాజేష్



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** భారత దేశంలో జంతు సంక్షేమ చట్టాలు జంతువులపై క్రూరత్వం చట్టం 1960 సంరక్షణ చట్టం,1972 ప్రకారం జంతువులను ఉద్దేశపూర్వకంగా నైన లేదా నిర్లక్ష్యంగా నైన బంధించిన ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారని మండల పశు వైద్యధాధికారి కె. రాజేష్ అన్నారు. కొయ్యూరు మండలం డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి రాజేష్ తదితులు బృందం విద్యార్థులకు జీవజంతు కళ్యాణ్ దివాస్ సందర్భంగా జంతు సంక్షేమం పై అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో నిర్వహించిన పశు పోషణ నివారణ కార్యక్రమం లో రైతులకు వీటిపై అవగాహన కల్పించి స్థానికంగా సొంత పశువులకు కలిగే వివిధ వ్యాధులపై తీసుకోవాల్సిన వ్యాధులపై జాగ్రత్తలు తెలిపారు. అనంతరం ధర్మవరం,రామానపాలెం, చిట్టింపాడు గ్రామాల్లో 18 కుక్కలకు యాంటి రాబీస్ వ్యాక్సిన్ చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన పశు వైద్య శిబిరాల్లో కొయ్యూరు లో 201 ఆవులకు,415 మేకలకు,830 కోళ్ళకు నట్టల నివారణ మందులు మరియూ టీకాలు వేసినట్టు డాక్టర్ రాజేష్ తెలిపారు.

## లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసిన నెమలిపురి. సురేష్



**యర్రగొండపాలెం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లోయర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో.. మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా భారీ రక్త దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నెమలిపురి సురేష్ ,మంత్రి లోకేష్ పై ఉన్న అభిమానంతో రక్త దానం చేసారు.. రక్త దానం చేసిన సురేష్ ను గూడూరి ఎరిక్షన్ బాబు అభినందించారు.

# యువ నాయకుడైన నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసిన ప్రజలు

పుల్లల చెరువు జనవరి 23 (అఖండ భూమి న్యూస్): తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు, యువ మంత్రి నారా లోకేష్ భవిష్యత్తులో నారా చంద్రబాబు నాయుడు తరహాలో విజనరీ నాయకునిగా, ప్రజా నేతగా, ఉజ్వలమైన భవిష్యత్తుతో మరిన్ని ఉన్నత రాజకీయ శిఖరాలు అధిరోహిస్తారని ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించినటువంటి రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాయకులు అందరూ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రక్తదాత ప్రేమ దాత అంటూ యువ నాయకుడు లోకేష్ పుట్టినరోజు సందర్భంగాఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ పెట్టడం జరిగినది ఈ బ్లడ్ బ్యాంకులో నాయకులు అభిమానులు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నారా లోకేష్ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించి, రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో సంక్షేమ పథకాల అమలు కోసం నారా లోకేష్ సూచించిన డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) విధానాన్నే నేడు దేశమంతా అనుసరిస్తోందని గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అటువంటి విధానాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చాక ప్రత్యర్థుల నుంచి అనేక రకాల దుష్ప్రచారాలను, విమర్శలను ఎదుర్కొన్నారని, అయినా అమేయమైన ధైర్యంతో ముందుకు సాగి గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. 2014- 19 మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆ శాఖకే వన్నె తెచ్చేలా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, ఎల?డీ దీపాలు



ఏర్పాటు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలతో జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు స్వీకరించడం మనం చూసామన్నారు. 2019 తరువాత జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తూ, తెలుగుదేశం పార్టీని మనుగడ లేకుండా చేయాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీపై దాడి చేస్తూ, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తూ పాలన సాగించిన కాలంలో నారా లోకేష్ సాహసోపేతంగా వాటన్నిటిని ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలబడ్డారన్నారు. అలాగే ఈ సందర్భంగా

**పుల్లలచెరువు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్ల గోవింద్ మాట్లాడుతూ**

యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర చెయ్యకుండా వ్యాన్లు, మైకులు సీజ్ చేయడం, వాలంటీర్లను అరెస్టు చేయడం వంటి ఎన్నో దుర్మార్గాలు నాడు జగన్ చేసినా ధీటుగా ఎదుర్కొని, ప్రజల్లోకి వెళ్లారని, ఇదే సమయంలో చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేస్తే పాదయాత్రను తాత్కాలికంగా ఆపివేసి ఆయనకు,పార్టీకి అండగా నిలిచి మరలా చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పాదయాత్ర పూర్తి చేశారన్నారు. ఈ విధంగా ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని పట్టు వదలని విక్రమార్కుడిలా 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి 39 సంవత్సరాలు అయిందని, అటువంటి నియోజకవర్గంలో 2019లో నారా లోకేష్ పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, అయినా పట్టు వదలకుండా ఎక్కడ ఓడిపోయానో అక్కడే గెలవాలని ఆ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ ఆ నియోజకవర్గాన్ని కంచుకోటలా మార్చుకుని 91వేల ఓట్లతో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో నారా లోకేష్ గెలిచారని కొనియాడారు.

**అదేవిధంగా పుల్లల చెరువు మండలం మాజీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాదరావు మాట్లాడుతూ**

సాధారణంగా మంత్రిత్వ శాఖల్లో బరువు బాధ్యతలతో కూడుకున్న విద్యాశాఖను తీసుకోవడానికి ఎవరు ముందుకు రారని అయితే నారా లోకేష్ ఆ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నారన్నారు. మెగా డీఎస్సీతో 16,500 మంది ఉపాధ్యాయులను నియమించారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మొదలైన పథకాలతో విద్యా వ్యవస్థను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.ప్రస్తుతం కూడా ఆయన దావోస్ పర్యటనలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా పో రాడాలని వైసిపి నాయకులకు, కార్యక ర్తలకు పిలుపు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ





**పత్తికొండ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ పట్టణంలోని గోపాల్ ప్లాజా నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సమా వేశం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగా టి శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వ హించారు ఈ సమావేశానికి రీజినల్ కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభా కర్ రెడ్డి,కర్నూల్ జిల్లా పార్లమెంటు పరి శీలకులు మాజీ ఎంపీ బుట్టా రేణుక, వై యస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకు లపాడు ప్రదీప్ రెడ్డి,రాష్ట్ర సీఈసి సభ్యు లు ఎస్. రామచంద్ర రెడ్డి లు ముఖ్య అ తిథులుగా హాజరై నాయకులు,కార్యక ర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భం గా కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాణం కార్యకర్త లేనని,వారి త్యాగాలు,పోరాటాలే పార్టీకి అసలైన మూలధనమని పేర్కొన్నారు. ప్రతి బూత్?లో పార్టీ బలోపేతానికి ప్రణా ళికబద్ధంగా పని చేయాలని,ఇంటింటా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పా ర్టీని ప్రజల మధ్య మరింత బలంగా తీ సుకెళ్లాలని పిలుపునిచ్చారు.అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు.అక్రమ కేసులు, బెదిరిం పులు, పోలీసు వేధింపులు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్త ఎప్పుడూ తలవంచే అవసరం లేదని, ధైర్యంగా ఎ దురుదాడి చేయాలని సూచించారు.ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా పార్టీ అగ్రనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అండ గా నిలుస్తారని,కార్యకర్తల రక్షణే పార్టీ ప్రథమ కర్తవ్యమని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికలు కార్యకర్తల గౌరవం, హక్కుల కోసం జరిగే యుద్ధమని, అం దరూ ఏకతాటిపై నిలబడి విజయం సా ధించాలన్నారు.ఈ సమావేశంలో పత్తి కొండ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ నాయకులు,జిల్లా కమిటీ నాయ కులు, నియోజకవర్గ అనుబంధ సంఘా ల అధ్యక్షులు,మండల కన్వీనర్లు, ఎంపీ పీలు,జడ్పిటిసిలు,సర్పంచులు, ఎంపిటి సిలు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజకీయ కక్షలతో ప్రాణాలు తీస్తారా ఇది వైకాపా ఫ్యాక్షనిజం కాదా

- అల్లిపూడి ఘటనపై మండిపడ్డ టిడిపి రాష్ట్రా ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా

**తుని/అల్లిపూడి, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాజకీయ కక్షలతో నిండు ప్రాణాలను బలి తీసుకోవడం అత్యంత హేయమని, రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలి తప్ప.. ఇలా కక్షలు, కార్పణ్యాలకు దారి తీయకూడదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతతకు మారుపేరైన అల్లిపూడి గ్రామం నేడు వైకాపా దాష్టీకం వల్ల అల్లకల్లోలంగా మారిందని వారు మండిపడ్డారు.ఇటీవల వైకాపా వర్గీయుల దాడిలో హత్యకు గురైన లాలం బంగారయ్య, గాయపడిన శ్రీరామ్?లను పరామర్శించేందుకు గురువారం చింతకాయల విజయ్, రాజేష్? అల్లిపూడి గ్రామానికి వచ్చారు. తొలుత గాయపడిన శ్రీరామ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వైకాపా దాడిలో అసువులు బాసిన లాలం బంగారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బంగారయ్య తల్లిదండ్రులను ఓదార్చి, బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



**హంతకులను బహిష్కరించాలి**

ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ముద్దాయిలు పథకం ప్రకారమే ఈ హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. పక్కా ఆధారాలు సేకరించిన పోలీసు యంత్రాంగం, నిందితులను నడిరోడ్డుపై నడిపించిన తీరును అందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. తప్పు చేస్తే ఫలితం ఇలాగే ఉంటుందన్న సంకేతాలు వెళ్లాలని, భవిష్యత్తులో ఎవరూ హత్యలను ప్రేరేపించాలన్నా, హత్యలకు ఒడిగట్టాలన్నా భయపడేలా తుని పోలీసులు కేసును సమర్థవంతంగా నమోదు చేశారని కొనియాడారు.



బంగారయ్య హంతకులు బయటకు రాకూడదని, ఒకవేళ బెయిల్ వచ్చినా ఇలాంటి నరహంతకులను గ్రామ బహిష్కరణ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న తనయుల వెంట తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నేత గాడి రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు, వెలగా వెంకట కృష్ణారావు, అల్లిపూడి నాయకులు అంకంరెడ్డి బుల్లిబాబు, రుత్తల శ్రీనివాస్, అంకంరెడ్డి గోపి, చింతకాయల కొండబాబు, వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి ఎ, మనోజ్ అనంతపురం వారు ఈ పథకానికి విరాళం గా రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.శివప్రసాదుకు అందజేయడం జరిగింది.దాతకుతగురశీదు, ప్రసాదాలు,శేషవస్త్రంఅందజేయబడ్డాయి.

# ఘనంగా ఏపీ మంత్రి నారా లోకేష్ నా యుడు జన్మదిన వేడుకలు.

బత్తిన బ్రదర్స్ ఆధ్వర్యంలో హాస్పిటల్, వృద్ధాశ్రమంలో పండ్లు బెడ్లు పంపిణీ



**పతికొండ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు జన్మదిన వేడు కలను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు టిడిపి తెలు గు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బ త్తిన లోకనాథ్ నలకదొడ్డి గ్రామ టిడిపి అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ ఆధ్వర్యం లోశుక్రవారం పత్తికొండ పట్టణంలో స్థాని క టిడిపి కార్యాలయంలో టిడిపి ము ఖ్య నాయకులు కార్యకర్తల మద్యం కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అ నంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు,ప్ర భుత్వ హాస్పిటల్ లో రోగులకు పాలు బెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునా యుడు,నారా లోకేష్ నాయుడు తోనే అభివృద్ధి చెందుతుందని అన్నారు అ దేవిధంగా పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజ కవర్గ అభివృద్ధి ముందంజలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదే శం పార్టీ సీనియర్ నాయకులు సాంబశి వారెడ్డి.మండల కన్వీనర్ కడవల సుదా కర్.ప్రమోద్రెడ్డి,రఘు శేఖర్, లింగన్న,టి డిపి నాయకులు కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు

# మల్లవరంలో పారిశుధ్యానికి ప్రాధాన్యం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెత్త కుండీల ఏర్పాటు





**గోకవరం, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలోని మల్లవరం గ్రామంలో పారిశుద్ధ్య మెరుగుదల లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కీలక చర్యలు చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్రధాన ప్రాంతాల్లో చెత్త కుండీలను ఏర్పాటు చేసినట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. మల్లవరం గ్రామ సర్పంచ్ ఇ. అర్జున్ రావు, పంచాయతీ కార్యదర్శి భాల మంజూరి సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా నిర్దిష్టంగా ఏర్పాటు చేసిన కుండీల్లోనే వేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ చర్యల వల్ల గ్రామంలో పారిశుధ్య స్థాయి గణనీయంగా మెరుగుపడటంతో పాటు, దోమల బెడద తగ్గి అంటువ్యాధుల ముప్పు నివారించవచ్చని వారు పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమని వివరించారు. గ్రామంలో స్వచ్ఛమైన వాతావరణం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, చెత్తను తడి--పొడి వేరుచేసి కుండీల్లో వేయడం ద్వారా మల్లవరాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామపంచాయతీ నాయకులు పిలుపునిచ్చారు. అవసరాన్ని బట్టి మరిన్ని చెత్త కుండీలను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు పూర్తిస్థాయి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# గాయపడ్డ విలేఖరికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలంలో ప్రముఖ దినపత్రికలో విలేకరుగా విధులు నిర్వహిస్తున్న పాలపర్తి సత్యనారాయణ కు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు 20000 ఆర్థిక సహాయం ప్రకటించారు. విలేఖరి సత్యనారాయణ గత మూడు రోజుల క్రితం రాజమండ్రి తిరుమల పాఠశాల లో తమ పిల్లలను విడిచిపెట్టి తిరుగు ప్రయాణంలో వస్తుండగా రాజవమ్మంగి మండలం చెరుకుంపాకల టోల్గేట్ సమీపంలో కారు బోల్తా పడి తీవ్రంగా గాయపడి విశాఖపట్నం హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. అయితే కొయ్యూరు మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు ఎంపీపీ బడుగు రమేష్ తో పాటు పార్టీ నాయకులు తోటి విలేకరులు తెలియజేయడంతో తమ వంతుగా 20 వేల రూపాయలు అందజేస్తామని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తెలిపారు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీఐ శ్రీనివాస్ ఎస్సై కిషోర్ వర్మ



**కొయ్యూరు అల్లూరు జిల్లా జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం మండలంలో కాకరపాడు గ్రామంలో గ్రామస్తులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులు అందరూ తప్పనిసరిగా హెల్మెట్లు రికార్డులు తో ప్రయాణించాలన్నారు అలాగే మహమ్మారి అయిన గంజాయి నాటు సారా వంటి వాటి జోలికి వెళ్లి జైలు పాలు కావద్దని యువతకు సూచించారు. అనవసరంగా గంజాయి కేసుల్లో ఇరుక్కుని కుటుంబాలకు దూరం కాకుండా ఉండాలని హిత బోధ చేశారు. అదేవిధంగా మహిళల పట్ల దురుసు ప్రవర్తన వంటి చర్యలకు దూరంగా ఉండాలని అన్నారు

# స్వాతంత్ర్య పోరాట ధృవతార సుభాష్ చంద్రబోస్.ఎస్టీయు



**పత్తికొండ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ స్వతంత్ర పోరాట సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ ఒక ధ్రువతారగా నిలిచారని.తన చిన్ననాటి నుండే దేశభక్తి భావాన్ని కలిగి, బ్రిటిష్ కాలం నాటి ఐసిఎస్ (ఐ సి ఎస్) పరీక్ష లో నాలుగవ ర్యాంకులో ఉత్తీర్ణత సా ధించి బ్రిటిష్ వారికి పనిచేయడం ఇష్టం లేక అత్యున్నత పదవికి రాజీనామా చే శీ.భారతదేశ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీతో కలిసి పనిచేసి,సైద్ధాంతిక వి భేదాలతో ఫార్వర్డ్ బ్లాక్ 'వామపక్ష భా వం అనే పార్టీని స్థాపించారు.ఆజాద్ హింద్ ఫౌజ్ ఐఎన్ ఐను స్థాపించి సా యుధ పోరాటంతోనే స్వతంత్రం వస్తుం దని ఆకాంక్షించారు.సామ్యవాద భావా న్ని ఆయన బలంగా నమ్మేవారు.చలో ఢిల్లీ' వంటి ప్రసిద్ధ నినాదాలు ఇచ్చారు. నేడు సుభాష్ చంద్రబోస్129వ జయం తి వేడుకను ఎస్ టి యు జిల్లా ఉపాధ్య క్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవా రం ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా కౌన్సిలర్లు బలరాం, చంద్ర శేఖర్ రెడ్డి,ఇక్బాల్ హుస్సేన్,పత్తికొండ ఎస్ టి యు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజ్,ఎం.మారుతి, ఆర్థిక కార్యదర్శి మండ్ల వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ మంత్రి నారా లోకేష్ నా యుడు జన్మదిన వేడుకలు



**తుగ్గలి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు జన్మదిన వేడు కలను స్థానిక రాములు దేవాలయము నందు ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు ఆధ్వర్యం లో శుక్రవారం కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,నారా లోకేష్ నాయుడు తోనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి ముందంజలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, వల్లి వెంకటేష్, కోటేష్ గౌడ్, భాష, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవుకు సమీకృత బాలుర వసతిగృహమును సందర్శించిన ఐ హెచ ర ఫ్






**బనగానపల్లె జనవరి 23 (అఖండ భూమి న్యూస్): క్రైమ్ కౌంటర్ న్యూస్ :** అవుకు అవుకు మండలంలోని సమీకృత బాలుర వసతిగృహమును ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఐ హెచ?ర?ఫ్ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె. కంబగిరి స్వామి గురువారం సందర్శించారు వసతి గృహంలోని విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకుని పరిసరాల్లో ఉన్న ట్యాపులను మరియు టాయిలెట్స్ ను రూములను పరిశీలించారు అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అపరిశుభ్రంగా ఉంటే విద్యార్థులకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వచ్చి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు మెరుగైన విద్యను మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలని వార్డెన్ సాగర్ తో తెలిపారు కార్యక్రమంలో ఐ హెచ?ర?ఫ్ కొలిమిగుండ్ల మండల ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నాగరాజు తదితర ఐ హెచ?ర?ఫ్ బృందం పాల్గొన్నారు

# ములగపూడి సర్పంచ్ తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**రౌతులపూడి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర విద్యాశాఖ,మానవ వనరుల అభివృద్ధి,ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అదేశాల మేరకు కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు తొలుత భారీ కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ములగపూడి సర్పంచ్ తమరాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ సేవలను కొనియాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి,తాతకు తగ్గ మనవడిగా,తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ నిరూపించుకున్నారని ఆయన కొనియాడారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లోకేష్ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని,ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్

జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు







**అనకాపల్లి జిల్లా నాతవరం మండలంజనవరి 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మాత్యులు మరియు విద్యా శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ శ్రీ శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలు నాతవరం బస్టాండ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద శు క్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా ఆయన యువకులం పేరుతో పాదయాత్ర చేసిన చిత్రాలను చిత్రీకరించి అనంతరం బాణాసంచా పేల్చి ఆయన జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి అందరికీ పంచి పండ్లు స్వీట్లు ప్రతి ఒక్కరికి పంచిపెట్టి లోకేష్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువకుడు ఉత్సావంతుడు విద్యావేత్త అయిన నారా లోకేష్ సేవలు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో అవసరమని ఇటువంటి నాయకులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు నాతవరం కోఆపరేటివ్ బ్యాంకు సొసైటీ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతలు విజయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు శెట్టి లావ శెట్టి నాయుడు గొర్లి లావ పిన్ని రెడ్డి జోగారావు పిన్ని రెడ్డి వాసు చింతకాయల శ్రీను రాంబాబు చేబ్రోలు అప్పారావు ఇత్తంశెట్టి సీతారామమూర్తి శెట్టి బాపన్న శెట్టి జోగి నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారత జాతీయవాద నాయకుడు ఆజాద్ హింద్ అధిపతి సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి



**యానం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా బోస్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, ఎస్పీ-వరదరాజన్, ఎస్.ఐ పునీత్ రాజ్, ఉపాధ్యాయులు హం సాని రామలక్ష్మణుడు, కొల్లు ప్రసాద్,మట్టపర్తి శ్రీను,ఏ.ఎస్ రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామలక్ష్మణుడు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభావతి దత్-జానకీనాథ్ బోస్‌దంపతులకు 23 జనవరి 1897లో జన్మించారని..సుభాష్ చంద్రబోస్ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి బోస్ ఒకరని,1938 నుండి 1939 వరకు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా,రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో భారతదేశంలో బ్రిటిష్ పాలనను వదిలించుకోవడానికి కృషిచేసిన వ్యక్తి అని, బోస్ 1942 లో జపాన్ సహాయంతో ఆజాద్ హింద్ ఆర్మీ(భారత నేషనల్ ఆర్మీ)ని స్థాపించిన మహా మనిషి,భారత దేశ స్వాతంత్ర్య పోరాటానికి మార్గదర్శకుడు, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటానికి జపాన్ సహాయంతో ఆజాద్ హింద్ ఫౌజ్ ని స్థాపించిన వ్యక్తి...బోస్ ఇచ్చిన జైహింద్ అనే నినాదం భారతదేశ జాతీయనినాదంగా మారడానికి కారణమైన వ్యక్తి.నాకు రక్తంఇవ్వండి నేను మీకు స్వేచ్ఛనిస్తానని అన్న మహోన్నత వ్యక్తి. సుభాష్ చంద్రబోస్ కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదు,బ్రిటిష్ సామ్రాజ్యానికి గుండెల్లో వణుకు పుట్టించిన నాయకుడు,ఐ.సి.ఎస్ వంటి అత్యున్నత బ్రిటిష్ ఉద్యోగాన్ని దేశ స్వాతంత్ర్యం కోసం త్యజించిన వ్యక్తి,స్వేచ్ఛను అడుక్కోవడం కాదు లాక్కోవాలనే తత్వంతో ముందుకెళ్లిన విప్లవకారుడు,విదేశీ గడ్డపై నిలబడి కూడా భారతదేశానికి తాత్కాలిక స్వతంత్ర ప్రభుత్వాన్ని ప్రకటించిన ఏకైక నాయకుడు,ఆజాద్ హింద్ ప్రభుత్వానికి స్వంత కరెన్సీ,స్టాంపులు, కోర్టులు ఏర్పాటు చేసిన దూరదృష్టి గల నేత,మహిళలకు సమాన గౌరవంఇస్తూ ఝాన్సీ లక్ష్మీబాయి రెజిమెంట్ అనే మహిళా సైన్యాన్ని ఏర్పాటు చేసిన ముందుచూపు గల నాయకుడు,కుల-మత భేదాలు లేని అఖండ భారత జాతీయతకు ప్రతీక నేతాజీ జీవితం మనకు చెప్పేది ఒక్కటే దేశంకోసం త్యాగం చేయడానికి భయపడకూడదని స్వాతంత్ర్యం విలువ మాటల్లో కాదు పోరాటంలో ఉంటుందని నేతాజీ ఆలోచనలు చరిత్ర కాదు ఈతరం దేశభవిష్యత్తుకు మార్గదర్శకమని ఈ సందర్భంగా రామలక్ష్మడు తెలిపారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేశా... ఎప్పటికీ పని చేస్తా

### కొంత మంది పని కట్టుకొని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పార్టీలో తాను ఇన్చార్జ్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ బలోపేతం కోసమే పని చేశానని, ఇప్పటికీ, ఎప్పటికీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర స్పష్టం చేశారు. శు క్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని జనసేన నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేస్తూ వస్తున్నానని తెలిపారు. తాను పార్టీ కోసం కష్టపడుతున్న తీరును గుర్తించి తనకు పార్టీ అధిష్ఠానం రాష్ట్రంలోనే కీలకమైన నర్సీపట్నం నియోజకవర్గానికి జనసేన పార్టీ ఇన్ చార్జ్ గా నియమించిందన్నారు. అప్పటి నుంచి కూడా పార్టీ అభ్యున్నతి కోసం, ప్రజల సమస్యలపై ఎంతో కష్టపడ్డానని, ప్రజల కోసం అనేక పోరాటాలు చేశానని గుర్తు చేశారు. గత వైసీపీ హయాంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి మాట్లాడినందుకు తనపై ఎన్నో కేసులు పెట్టారని, వాటన్నింటిని ఎదుర్కొన్నానన్నారు. పార్టీని ముందుకు తీసుకువెళ్లడం కోసం నియోజకవర్గంలో ప్రతీ పంచాయతీలో సమావేశాలు పెట్టి పార్టీ ఆశయాలు, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను వివరించి ఎంతో మందిని పార్టీలో చేరేలా కృషి చేశానని, దీని ఫలితంగా గతంలో ఎంతో మంది జనసేనలోకి స్వచ్ఛందంగా వచ్చారన్నారు. నియోజకవర్గంలో 700 ఉన్న క్రియాశీల సభ్యత్వాన్ని 5000 వరకు తీసుకువెళ్లానన్నారు. జనం కోసం జనసేన కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో ఆరిలోవ రోడ్డు విషయమై తాను నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆమరణ నిరాహారదీక్ష కూడా చేసినట్లు చెప్పారు. అయితే ఇటీవల కాలంలో కొంత మంది తనను ఇన్చార్జ్ పదవి నుంచి తప్పించాలనే శతవిధాలా కుట్రలు, ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కొంత మంది మా పార్టీలో ఉంటూ రంగురాళ్లు, భూతగాదాలతో సంబంధాలు పెట్టుకొని డబ్బు సంపాదనే ధ్యేయంగా వైసీపీతో కుమ్మక్కై కార్యక్రమాలు చేస్తుంటే, దీన్ని గ్రహించిన తాను జనసేన పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని ఎన్నో సార్లు మందలించడం జరిగిందన్నారు. దీనిపై తనపై కక్ష పెట్టుకొని నన్ను ఇన్చార్జ్ పదవి నుంచి తప్పించాలని తప్పుడు ఆరోపణలు చేయడం మొదలు పెట్టారన్నారు. ప్రస్తుతం తనపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్న వారు నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో ఒక నిరుపేద కుటుంబాన్ని పార్టీని అడ్డు పెట్టుకొని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. ఇటీవల నాతవరం మండలంకు చెందిన ఒక యువతిని ఎన్నో ప్రలోభాలకు పెట్టి తనపై పోలీస్ ఫిర్యాదు చేయించారని, అయితే మరలా స్వచ్ఛందంగా ఆ యువతి పోలీస్ ఫిర్యాదును వెనక్కు చేసుకుందని గుర్తు చేశారు. ఈ విధంగా ఇటీవల కాలంలో తన ఎదుగుదల, కూటమి ధర్మాన్ని పాటిస్తూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో సన్నిహితంగా మెలగడాన్ని స్పీకర్ కూడా కూటమి ధర్మాన్ని పాటిస్తూ జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గా తనకు ఇస్తున్న ప్రాధాన్యత చూసి ఓర్వలేక వీరంతా ఇటీవల కాలంలో ఎన్నో చిల్లర వేషాలు వేస్తున్నారన్నారు. కొంత మంది పార్టీలో ఉన్న వారే కూటమికి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్నారు. ఈ విషయాలన్నింటిని రాష్ట్ర పార్టీ పెద్దలకు తెలియజేయడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించారన్నారు. తనపై కుట్ర పూరితంగా చేస్తున్న ఆరోపణలకు కారణమైన వ్యక్తుల వివరాలను పార్టీ కార్యాలయాన్ని పంపించడం జరిగిందని చెప్పారు. నాపై చెడ్డ ముద్ర వేయాలనే దురుద్దేశంతో ఒక వర్గం కుట్రపూరితంగా అబద్ధపు ప్రచారాలు చేస్తూ పార్టీ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా, ఎలాంటి అవరోధాలు ఎదురైనా తాను మాత్రం జనసేన పార్టీకి అంకితభావంతో పనిచేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం, ప్రజల సంక్షేమమే తన ఏకైక లక్ష్యమని సూర్యచంద్ర తేల్చిచెప్పారు. కూటమి హయాంలో నియోజకవర్గంలో జనసేనకు అనేక పదవులు వచ్చాయన్నారు. నాలుగు ఎండోమెంట్ ఇచ్చారని, ఒక మార్కెట్ కమిటీ డైరెక్టర్, రెండు పిఏసిఎస్ డైరెక్టర్లు, భవిష్యత్లో మరెన్ని వస్తాయని చెప్పారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సైతం కూటమి ధర్మాన్ని పాటిస్తూ తమ నాయకులకు గౌరవాన్ని ఇస్తున్నారన్నారు. కూటమి హయాంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నర్సీపట్నం నియోజకవర్గంకు రూ.411కోట్లు అభివృద్ధి పనులకు తీసుకువచ్చారన్నారు. అలాగే మున్సిపాలిటీలో రూ.125కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. పవన్ కళ్యాణ్ తన ఆరాధ్యదైవమని, సామాన్య వ్యక్తిని అయిన తనకు నియోజకవర్గ ఇన్చార్జ్ అప్పగించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంచాద హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, చోద్యం పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబల్ల సాంబమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ నాగమల్లేశ్వరి, వెంకటేశ్వరస్వామి ఆలయ డైరెక్టర్ వాసురాజు, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మాకవరపాలెం మండల ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు, నాతవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్, మాకవరపాలెం యూత్ అధ్యక్షులు ఎస?స్.కుమార్, గొలుగొండ మండల యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్, సీనియర్ నాయకులు మరశా అబ్బానాయుడు, జనసైనికులు పాల్గొన్నారు.

## జిల్లా స్తాయి పోటీలకు వీరభద్రాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**యర్రగొండపాలెం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని పాఠశాలకు పేరుప్రతిష్ఠలు తీసుకురావాలన్నారని వ్యాయమ ఉపాద్యాయురాలు పి.సుభాషిని ఒక ప్రకటనలో తెలుపుతూ ఎంపికయిన విద్యార్థుల వివరాలు9వ తరగతి చదువుతున్న లక్ష్మీ పవిత్ర,7వ తరగతి చదువుతున్న అవంతిక ఖో ఖో ఖ14 విభాగంలో కబడ్డీ ఖ17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న చిన్నారి ఒంగోలులో జరగే రాష్ట్ర స్తాయి పోటీల సెలక్షన్స్ లో పాల్గోంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల బోదనా సిబ్బంది క్రిష్ణమూర్తి ,బాషా తదితరులు పాల్గొన్నారు.

## నోవి స్కూల్ నందు ఘనంగా వసంత పంచమి.



**తుగ్గలి జజనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నోవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సరస్వతి పూజ మరియు సామూహిక అక్షరభ్యాస మహోత్సవం అంగరంగ వైభవంగా,సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. నోవీ హై స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా నర్సరీ నుండి ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థులకు మరియు నూతనంగా చేరినటువంటి కొత్త విద్యార్థులచే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులను పండితులు ఆశీర్వదించి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## లెఫ్ట్ పవర్ హౌస్ ఉద్యోగులు పలువురు డైరెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు



**లెఫ్ట్ పవర్ హౌస్ శ్రీశైలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు తెలంగాణ లెఫ్ట్ పవర్ హౌస్ జెన్కో ఉద్యోగులు, సివిల్ డైరెక్టర్ అజయ్. ఐడిల్ బాలరాజు. ఐడిల్ , డైరెక్టర్. విజిలెన్స్ ఎస్పీ.ను.విద్యుత్ శాఖ ఉన్నత అధికారులకు. శ్రీశైలం. తెలంగాణ టీజీ జెన్కో ఎంప్లాయిస్. ఐందారు లక్ష్మయ్య. ఆర్.ఏసయ్య, వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శ్రీశైలం మల్లన్న,లడ్డూ ప్రసాదాలను శేష వస్త్రం,అందజేయడం జరిగింది.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు





**యర్రగొండపాలెం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉ విద్యాశాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనాయకులు యువగళం సారథి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సామాజిక సేవలో పాల్గొని నారా లోకేష్ పిలుపు మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు నారా లోకేష్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, 5 మండలాల అధ్యక్షులు చిట్యాల వెంగళ్ రెడ్డి, పోట్ల గోవిందు, షేక్ మాబు, మెట్టు శ్రీనివాసరెడ్డి, మేకల వల్ల రాజు, మరియు టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

### నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త వెలగ వెంకట కృష్ణారావు శుక్రవారం రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు మరియు విద్యాశాఖ మాత్యులు గౌరవనీయులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి మంచి గుండు సామాగ్రి ఫెల్పి కేకు కట్ చేసి పండ్లు స్వీట్లు పంచి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువ నాయకులు విద్యావేత్త నారా లోకేష్ ఉండడంవల్ల రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగ కల్పన వచ్చే విధంగా కృషి చేస్తున్న యువ నాయకులకు ఆయురారోగ్యాలు నిండుగా మెండుగా ఉండాలని ఆయన కోరారు

## పుల్లలచెరువు మండలంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**పుల్లలచెరువు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువులోని అంబేద్కర్ నగర్ లో రాష్ట్ర ఐటీ,విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక నాయకులు గొల్లె ముక్కు రాము,అంజిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు అంబరాన్ని తాకాయి.ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పలువురు నాయకులు మాట్లాడుతూ యువతకు నారా లోకేష్ రోల్ మోడల్ గా నిలిచారన్నారు.ఎస్సీల సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని అన్నారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ గాడిన పడిందని అన్నారు. అనంతరం భారీ కేకును కాలనీ వాసులకు పంచి పెట్టారు. నాయకులు ఉప్పల. హనుమంతు, ఎంపీటీసీ రాధాకృష్ణ, మండల టీడీపీ ఉపాధ్యక్షులు ఇమామ్ యాదవ్,మేడికొండ. లక్ష్మణ, కంచర్ల యల్లయ్య యాదవ్, బైలర్ శ్రీను,కుదుములు. లాలయ్య, ఎస్సీ నాయకులు బక్కయ్య,ఉప సర్పంచ్ ఎలిసెల.చిన్న వెంకటయ్య,పెద్ద నాసరయ్య, గాలంకి. చెన్నయ్య, తాసం. అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సి.హెచ్ రాంబాబు. జనవరి 23 (అఖండ భూమి న్యూస్)** మండల పరిధిలోని ఐలుసుల పాలెం గ్రామంలో స్థానిక నాయకులు కొనకళ రవికిరణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో పయనిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి తినిపించారు. అనంతరం రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల పార్టీకి పునాదులని పలు సందర్భాల్లో తెలియజేశారు ఈ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న కొనకళ రవి కిరణ్ ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, కార్యాలయ సెక్రటరీ నాగ పార్వతి ,రాష్ట్ర నాయకులు డీవి రాంబాబు, డిసి చైర్మన్ ఎం ఆర్ కె ,సీనియర్ నాయకులు పీటా వెంకటేశ్వర్లు ,సొంటి సుబ్బయ్య, కంచుల వెంకటేశ్వరరావు ,దీవి శ్రీనివాసరావు ,పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కొనకళ రవి కిరణ్ ఆధ్వర్యంలో గుట్టపల్లిలోని మేరీ రోజ్ బద్ధ్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నందికొట్కూరు పట్టణంలో ఘనంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు.

### ముఖ్య అతిథిగా మండ్రా. శివానందరెడ్డి. టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్....



**నందికొట్కూరు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా. లోకేష్ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. జన్మదిన వేడుకలు సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని కోటాస్కూల్లో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా.శివానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా బుక్స్ అండ్ ఫ్యాట్స్ పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా హాస్పటల్లో ఉన్న పేషెంట్లకు పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ విధంగా మంత్రి నారా. లోకేష్ బాబు యొక్క జన్మదిన వేడుకలు సందర్భంగా ఘనంగా పలు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపిమండల కన్వీనర్, కౌన్సిలర్లు,ఏఎంసీ?చైర్మన్,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు, పాల్గొనడం జరిగింది.

## నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నాయకులు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు మరియు విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం తన స్నేహితులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన జన్మదిన సందర్భంగా స్వీట్లు పండ్లు పంచి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో యువకులం పాదయాత్రలో ఆయన నుండి ప్రశంసలు పొంది ప్రతిభ అవార్డును పొందారు

## బహుముఖ ప్రజ్ఞాశాలి నారా లోకేష్

### లోకేష్ జన్మదిన వేడుకల్లో టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్



**శంఖవరం: జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర సాంకేతిక పరిజ్ఞాన, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రపంచ మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి అని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని విద్యార్థుల సమూహంలో టిడిపి నేత పర్వత సురేష్ టిడిపి కార్యకర్తలతో కలిసి మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకుని కేక్ కట్ చేసి, విద్యార్థులకు పంచి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన శైలిలో విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తూ, యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ఘనత నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. ఎన్నో కీలక మార్పులు చేసి విద్యావ్యవస్థను ఆధునీకరించిన, టిడిపిలో సమూల మార్పులు తీసుకువచ్చి కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారని, ప్రపంచ మేధావిగా ఎదుగుతున్న నాయకుడు నారా లోకేష్ అని, మేధావిలో చంద్రబాబునాయుడుకు తనయుడిగా, సేవా కార్యక్రమాల్లో భువనేశ్వరమ్మ తనయుడిగా కీర్తినార్జించారన్నారు. అనంతరం శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, రొట్టెలు సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆన సర్పంచ్ చింతకాయల కుమార్, టిడిపి నేతలు బొర్రా వాసు, పర ప్రసాద్, రవణ సతీష్, బైరా శ్రీరామ్మూర్తి, బొర్రా లచ్చబాబు, అడపా వీరబాబు, దాసరి బాబూరావు గవిరెడ్డి గురునాథ్,తదితరులు పాల్గొన్నారు.

## యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు.



**కాట్రేనికోన జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర విద్యాశాఖ,ఐటి శాఖ మంత్రి వర్యులు, యువ నేత నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో కాట్రేనికోన ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు, రాష్ట్ర ఆక్వా బోర్డు డైరెక్టర్ విత్తనాల బుజ్జి, మోకా ఆన్నాజీ,బందారు యేసు, కముజు లక్ష్మి రమణారావు,ఎస్. వెంకటేశ్వరరావు, విత్తనాల వెంకటరమణ,తెలుగు యువత అధ్యక్షుడు వంగా దుర్గ బాబు, గిద్దాడ శ్రీను,కాలాడి వీరబాబు,రాగిరెడ్డి బాబు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆక్స్ ఫర్డ్ లో చదువుల వసంతం



**ప్రత్తిపాడు జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో చదువుల తల్లి సరస్వతి దేవికి అత్యంత విద్యాసంస్థల అధినేతలు రామిశెట్టి వీర్రాజు, రామిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు చిన్నారులు సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోగిలి వినోద్ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు. రామిశెట్టి రాంబాబు మాట్లాడుతూ సరస్వతి దేవి జన్మదినమైన వసంత పంచమి పురస్కరించుకుని గత 16 సంవత్సరాల నుండి పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భారతీలో ఏ విధంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తారో అదేవిధంగా పాఠశాలలో సరస్వతీదేవి జన్మదినమైన వసంత పంచమి రోజున చిన్నారులచే నిర్వహించడం వల్ల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కొత్తూరు సెంటర్ దుకాణదారులకు తడి పొడి చెత్తపై ఎంపీడీఓ ఏ రాజు ఆధ్వర్యం లో అవగాహన



**ఆలమూరు, జనవరి 23(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లోని దుకాణదారులకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై ఎంపీడీఓ రాజు, చింతలూరు నీటి వినియోగదారుల సంఘం ప్రెసిడెంట్ గారపాటి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ వేణి (చింతలూరు), సెక్రటరీ వీరన్న ,చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజు, గారపాటి మాట్లాడుతూ చెత్తను వేరు చేయడం ద్వారా పరిశుభ్రత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు. ప్రతి దుకాణదారుడు తడి చెత్తను ఒక డబ్బాలో, పొడి చెత్తను మరో డబ్బాలో వేయాలని సూచించారు.గ్రామ పంచాయతీ సెక్రటరీలు వేణి, వీరన్న చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. దుకాణదారులు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

## నాతవరం హైస్కూల్లో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోత్సాహ కార్యక్రమం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం హై స్కూల్లో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రోత్సాహక కార్యక్రమం జరిగింది జాతీయ స్థాయి గ్రాఫింగ్ రేసింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన 16 మంది విద్యార్థులకు పోలీసు శాఖ తరఫున స్పోర్ట్స్ కిట్లు డ్రెస్సులు అందజేశారు ముగ్గురు ఉత్తమ క్రీడాకారులకు షూస్ బ్యాగులు సర్టిఫికేట్ ఫ్రైజ్ ఇచ్చారు అలాగే ఎన్సిసి శిక్షకుల సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు కిట్లు యూనిఫామ్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పులకుర్తి గ్రామంలో దౌర్జన్యం

## వడ్డీల పేరుతో ఇంటిని ఖబ్జా





**తూర్పుగోదావరి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం పులకుర్తి గ్రామంలో దౌజన్యకారులు రెచ్చిపోతున్నారు ...అడ్డువస్తే దాడిచేస్తూవున్నారు... వడ్డీల పేరుతో స్థలాలు ఖబ్జాచేసి అందినకాడికి దోచుకుంటున్నారు... ఈ దౌజన్యకారులకు అటు రాజకీయ నాయకులు ,ఇటు పోలీసులు అండతో కొంతమంది ఖబ్జాదారులు రెచ్చిపోతున్నారు... వీరి ఆగడాలకు పులకుర్తి గ్రామంలో ఓ కుటుంబం న్యాయంకోసం మీడియా ముందుకు వచ్చింది...ఈ సందర్భంగా బాధితులు అనపర్తి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడినారు... తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం పులకుర్తి గ్రామంలో మామిడి శెట్టి లక్ష్మణరావు డబ్బులు అవసరం మై మాచవరం గ్రామానికి చెందిన మేడపాటి అయ్యప్ప రెడ్డి దగ్గర 2003 వ సంవత్సరంలో తనకాపై ఐదు లక్షల రూపాయలు తీసుకున్నాడు,అయితే ఆరు నెలల తర్వాత రామచంద్రపురంలో రిజిస్ట్రేషన్ చెల్లదని మళ్లీ అనపర్తిలో రిజిస్ట్రేషన్ చేయాలని మామిడి శెట్టి లక్ష్మణరావుని నమ్మించి నమ్మకం కలగజేసి మహేంద్రవాడకు చెందిన కొవ్వూరి బాల వీర రెడ్డికి క్రియ దస్తవేజ్ చెంచాడు. మామిడి శెట్టి లక్ష్మణరావుకి తెలియదు,అదేవిధంగా మళ్లీ ఈ స్థలం పక్కన మరొక స్థలం ఉంటే దానిని కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి మామిడి శెట్టి పార్వతికి మాయమాటలు చెప్పి సర్వే నెంబర్ సరిచేయాలని నమ్మబలికి, పక్క స్థలం కూడా రిజిస్టర్ చేయించుకోవడం జరిగింది.. అలాగా ఈ మూడు సంవత్సరాల్లో నగదును విడతలవారీగా వడ్డీ క్రింద జమ చేసుకొని మేడపాట అయ్యప్ప రెడ్డి,కొవ్వూరి బాల వీర్రెడ్డి, వీళ్లిద్దరూ ఏకమై ఖాళీ స్థలములను రిజిస్టర్ చేయించుకున్నాడు... ఆ స్థలములో మామిడి శెట్టి లక్ష్మణరావు ఇల్లు కట్టుకొని ఉంటున్నాడు. ఆ ఇంటికి పన్ను రసీదు కూడా పుట్టించుకుని,ఆ ఇల్లు ఖాళీ చేయమని జనవరి 12వ తేదీన వచ్చి ఇల్లు ఖాళీ చేయాలని ఖాళీ చేయాలని రౌడీలు తీసుకువచ్చి ఇంటి నుండి బయటకు గెంటేయడం జరిగింది. తరువాత అనపర్తి పోలీస్ స్టేషన్ లో నేను పిర్యాదు చెయ్యడం జరిగింది. నేనున్నా ఇల్లుకు తాళం వేసేస్తే ఆ తాళం బద్దలు కొట్టి నేను ఇంట్లోకి వెళ్లిపోవడం జరిగింది... ఆ వెంటనే కొవ్వూరి బాల వీరరెడ్డి, మేడపాటి అయ్యప్ప రెడ్డి, రౌడీలను తీసుకుని వచ్చి నా భార్య బాత్రూం లో ఉన్న సరే చీర లాగేసి నన్ను కూడా కొట్టి బయటకు తోసేయడం జరిగింది అని మీడియాతో వాపోయారు... ఇది కాకుండా మేడపాటి అయ్యప్ప రెడ్డి చెప్పినట్లే చేసి నన్ను ఇంట్లోంచి బయటికిలాగి అనపర్తి పోలీస్ స్టేషన్ కి రాత్రి పది అయినా సరే ఒంటిగంట వరకు పోలీస్ స్టేషన్లో ఉంచారు అని చెప్పారు... అలాగే మరుసటి రోజున పులగుర్తి గ్రామానికి చెందిన వైట్ల సుబ్బారావు , స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దగ్గరికి వెళ్లి పెద్దలు చెప్పగా రామకృష్ణారెడ్డి పోలీసులు చూసుకుంటారు, పోలీస్ స్టేషన్ కి వెళ్ళండి అని చెప్పడం జరిగింది అని అన్నారు. నేను తీసుకున్న 5 లక్షలకు నా ఇల్లు దోచేస్తున్న మేడపాటి అయ్యప్ప రెడ్డి పైన కొవ్వూరి బాల వీర్రెడ్డి పైన పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇచ్చిన ఈరోజు వరకు ఏ విధమైన చర్యలు తీసుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు... అనపర్తి నియోజకవర్గం లో ఉన్న ప్రింటింగ్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా నాకు జరిగిన అన్యాయాన్ని ఈ సమాజానికి తెలియజేస్తారని నేను ఒకవేళ బాల వీర్రెడ్డికి మేడపాటి అయ్యప్ప రెడ్డికి డబ్బులు ఇవ్వవలసి వస్తే వారు కోర్టును ఆశ్రయించి కోర్టులో ఆర్డర్ తెచ్చుకుని అమీనాతో, పోలీసు సిబ్బందితో కలిసి ఇంట్లోకి ప్రవేశించాలి తప్ప,రౌడీలతో వచ్చి ఈ విధంగా చేయటం ఎంతవరకు ధర్మమని అనపర్తి మీడియా సమావేశంలో బాధితులు వారి గోడు వెళ్లబోసుకున్నారు... అదేవిధంగా మాకు న్యాయం చెయ్యాలి అని బీసీ నాయకులు తెలుగు జనతా పార్టీ అధ్యక్షులు పెద్దంశెట్టి వెంకటేశ్వరరావును కలిసి వారి బాధను వివరించారు దీనితో పెద్దింశెట్టి మాట్లాడుతూ ఇల్లు ఖాళీ చేయాలంటే కోర్టు ఆర్డర్ ఉండాలి, పోలీసులు పరిమిషన్ ఉండాలి, కోర్టు అమ్మీనా ఉండాలి అని ఆ విధంగా ఖాళీ చేయించాలి తప్పు రౌడీలను తీసుకుని వచ్చి ఈ విధంగా ఖాళీ చేయటం చట్టబద్ధం కాదని పెద్దింశెట్టి అన్నారు... ఈ కార్యక్రమంలో పిల్లి రమణ, కె.సత్యప్రసాద్,రేఖ.నాగేశ్వరరావు, కలగా.శేషు, నడే. వెంకటరమణ, అల్లు.రమేష్, గుమ్మాల. రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా వసంత పంచమి మరియు సుభాష్ చంద్రబోస్ జయంతి



**గండేడ్. జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూల దండ వేయడం జరిగింది. అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి సందర్భంగా అతని చిత్రపటానికి పూలదండ వేసిన తరువాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి మాట్లాడుతూ వసంత పంచమి అంటే సరస్వతి దేవి జన్మించిన రోజు అందుకే ఈ రోజును ఆమెకు అంకితం చేసి పూజిస్తారు. ఈ పండుగ వసంత ఋతువు ప్రారంభంను సూచిస్తుంది. శీతాకాలం నుంచి వసంత ఋతువు ప్రారంభాన్ని సూచిస్తుంది కాబట్టి దీనికి వసంత పంచమి అని పేరు వచ్చింది. సుభాష్ చంద్రబోస్ 1897 సంవత్సరంలో ఒడిషా రాష్ట్రంలోని కటక్ పట్టణంలో జానకి నాథ్ బోస్, ప్రభావతి బోస్ అనే పుణ్య దంపతులకు జన్మించాడు. ఇతని విద్యాభ్యాసం కటక్ లోని రావేన్స్ స్కూల్లో చేశాడు 1920 సంవత్సరంలో భారతీయ సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరై అందులో నాలుగో స్థానంలో నిలిచాడు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీస్ నుండి వైదొలగి భారత స్వాతంత్ర సమరంలో పాల్గొన్నాడు. భారత ప్రజలను బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలలో తమతో పాటు చేరమని పిలుపునిచ్చాడు బ్రిటిషర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు శాంతి వల్ల స్వాతంత్రం రాదని మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తానని దేశ ప్రజలకు నడిపిన ధైర్యశాలి నేతాజీ 1943 సంవత్సరంలో ఆజాద్ హిందూ ఫౌజ్ ను,ఏర్పాటు చేశారు ఇతని జీవితం ధైర్యానికి త్యాగానికి దేశభక్తికి ప్రతీక ఆయన ఆలోచనలు పోరాటం ఈరోజుకి యువతను ప్రేరేపిస్తూనే ఉన్నాయి. యువతనే దేశ భవిష్యత్తు అని విశ్వసించి వారిని జాగృతం చేయాలని ప్రయత్నించారు. 1945 సంవత్సరం ఆగస్టు 18న విమాన ప్రమాదంలో చనిపోయినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది అతను చనిపోలేదని కొందరు నమ్ముతారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె.వెంకటయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# ఇప్పటి వరకు ఆపరేషన్ స్మైల్ -XII లో భాగంగా

# 106 మంది పిల్లల రక్షణ - వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్




**వికారాబాద్. జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** వికారాబాద్ జిల్లాలో బాలల రక్షణ మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చేపట్టిన "ఆపరేషన్ స్మైల్-ఃXX" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ స్పెషల్ డ్రైవ్?లో ఇప్పటివరకు మొత్తం 106 మంది పిల్లలను రక్షించడం జరిగిందని, ఇందులో 90 మంది బాలురు, 16 మంది బాలికలు ఉన్నారని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కుటుంబాలకు చెందిన పిల్లలను కూడా ఈ ఆపరేషన్ ద్వారా గుర్తించడం జరిగింది. ఇలా రక్షించిన వారిలో బీహార్ నుండి 05, రాజస్థాన్ నుండి 02, ఆంధ్రప్రదేశ్ నుండి 01, పశ్చిమ బెంగాల్ నుండి 01, జార్ఖండ్ నుండి 01 మరియు కర్ణాటక నుండి 01 చొప్పున పిల్లలు ఉన్నారు. వీరిని వారి తల్లిదండ్రుల చెంతకు లేదా సంరక్షణాలయాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీలు, బేకరీలు, హోటళ్లు మరియు ఇతర వాణిజ్య సముదాయాలలో తనిఖీలు నిర్వహించి, అక్కడ వెట్టిచాకిరి చేస్తున్న పిల్లలకు విముక్తి కల్పించారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమించి పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ హెచ్చరించారు. ఈ క్రమంలో ఇప్పటివరకు బాధ్యులైన యజమానులపై మొత్తం 23 ఎఫ్.ఐ.ఆర్ (ఫీ×=ం) లను నమోదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తు బడిలోనే ఉందని, వారి బాల్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా పిల్లలు పని చేస్తూ కనిపిస్తే లేదా బాలల హక్కులకు భంగం వాటిల్లే ఘటనలు దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా గమ్యం చేరుదాం,

# 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మరియు తాండూర్ ఎమ్మెల్యే





**వికారాబాద్. జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 'అలైవ్ అరైవ్' (ూశ్రీఱవ ూతీతీఱవ) కార్యక్రమంలో శనివారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ మరియు తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత ఇంద్ర చౌక్, శివాజీ చౌక్ మరియు బాలాజీ నగర్ మీదుగా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు నిబంధనలపై నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక వ్యక్తి ప్రాణాన్ని తీయడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన ఇళ్లు ఆర్థికంగా, సామాజికంగా చితికిపోతాయని గుర్తు చేశారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 2026 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను కనిష్ట స్థాయికి తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. వాహనదారులు అతివేగాన్ని నియంత్రించుకోవాలని, 'వేగం కంటే ప్రాణం మిన్న' అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను విస్మరించకూడదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం అనేది భయం వల్ల కాకుండా, బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి ప్రాణాంతకమని, ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో తాండూర్ డి?ఎస్?పి ఎన్.యాదయ్య,టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్, కరణ్ కోట్ సి?ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ నుండి డాక్టర్ ప్రసాద్,నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# "అరైవ్ అలైవ్" నినాదంతో మహబూబ్ నగర్ లో రోడ్డు భద్రత బైక్ ర్యాలీ

### హెల్మెట్ వాడకం ద్వారా ప్రాణ రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

**మహబూబ్ నగర్. జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం మహబూబ్?నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్?నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమై క్లాక్ టవర్, అశోక టాకీస్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, మెట్టుగడ్డ యూ-టర్న్ తీసుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న పోలీసు సిబ్బంది అందరూ తమ తమ ద్విచక్ర వాహనాలతో హెల్మెట్లు ధరించి పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా ప్రయాణిస్తూ ప్రజలకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, హెల్మెట్ వాడకం ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ కవచమని తెలిపారు. "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని సాధించాలంటే ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే సీట్?బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, సెల్?ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ బైక్ ర్యాలీ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

# పత్రికా రంగంలో అఖండ భూమి తెలుగు దినపత్రిక ముందడుగు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**డోన్ ప్రతినిధి జనవరి 23 (అఖండ భూమి న్యూస్) :** ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో అఖండ భూమి తెలుగు దినపత్రిక రెండు తెలుగు రాష్ట్రాలలో ముందడుగు వేస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ నియోజకవర్గ కేంద్రంలో తన స్వగృహం నందు అఖండ భూమి తెలుగు దినపత్రిక 2026 సంవత్సరం క్యాలెండర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అఖండ భూమి తెలుగు దినపత్రిక ప్రధాన సంపాదకుడు ఎం ఈశ్వరయ్య, డోన్ అఖండ భూమి ప్రతినిధి కే గణేష్ కుమార్, టౌన్ రిపోర్టర్ అను కుమార్ లు డోన్ ఎమ్మెల్యేను కలవడం జరిగింది. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అఖండ భూమి తెలుగు దినపత్రిక తమదైన శైలిలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి అఖండ భూమి తెలుగు దినపత్రిక ప్రజా శ్రేయస్సును కోరే దినపత్రికగా ఎదుగుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేటి యువతకు సుభాష్ చంద్రబోస్ ఆదర్శప్రాయుడు - డా.సుధాకర్ గౌడ్







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** 129వ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలోని దక్షిణ ప్రాంగణంలో పరాక్రమ దేవస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ సుధాకర్ గౌడ్ తో పాటు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ అంజయ్య , డాక్టర్ హరిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అత్యున్నతమైన ఐ.ఏ.ఎస్ పదవిని సైతం తృణప్రాయంగా త్యాగం చేసి, స్వాతంత్రం కోసం వివిధ దేశాల మద్దతు కోరుతూ ఉద్యమం చేశారని, ఆనాటి యువతకు స్వతంత్ర ఉద్యమంలో ఆజాద్ హిందు ఫౌజ్ స్థాపించి , యువతలో దేశభక్తిని నింపి, స్వాతంత్ర సమరానికి నాంది పలికారు అన్నారు. నేటి యువత వారి ఆశయాల సాధన కోసం. కృషి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉన్నత స్థానంలో ఉంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మనం చదువుతున్న చదువు సమాజానికి ఉపయోగపడాలనీ సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేసారు. యువత ఆయన ఆదర్శంగా దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ టి ప్రతిజ్ఞ, డాక్టర్.మోహన్ బాబు, డాక్టర్ నారాయణ గుప్తా, డాక్టర్ లలిత, డాక్టర్ నాగరాజు, డా.సబిత ఏపీఆర? డాక్టర్ సరిత,హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ విజయ్, మహేందర్, డా.అఫ్రీన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు , అధ్యాపకులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు గురించి అవగాహన కల్పించి, నూతనంగా 18 సంవత్సరాలు నిండినవారు ఓటు హక్కును నమోదు చేసుకోవడం, ఓటు హక్కు గురించి అవగాహన కల్పించడం,

**జరుగుతుందని అన్నారు.**

ఎనసస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ బి. అంజయ్య, డాక్టర్ హరిత మాట్లాడుతూ ఓటు అనేది అత్యంత విలువైనదని, ప్రజాస్వామ్య మనుగడకు ఒక ఆయుధం లాంటి, ఓటు హక్కు ప్రజాస్వామ్య నికి, ఆక్సిజన్ వంటిదని అన్నారు .మొట్టమొదటి ఓటు హక్కును భారతదేశంలో హిమాచల్ ప్రదేశ్ కు చెందిన రామ్ శరణ్ న్యాగీ వినియోగించుకున్నారని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకొని , నేటి యువత దేశానికి సరైన నాయకులను ఎన్నుకోవాలి అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డా. సునీత, అధ్యాపకులు డా. మోహన్ బాబు, డా. లలిత, డా. ప్రతిజ్ఞ, డా.నాగరాజు,డా. రమాదేవి, డా. ఇంద్రకరణ్, డా. కనకయ్య, డా. శ్రీకాంత్, డా. విజయ్, డా. సునీల్,డా. ఆఫ్రీన్,మహిపాల్ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్చర్ల నేతాజీ చౌక్?లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

### నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

### నేతాజీ త్యాగాలు యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే వ్యాఖ్య



**మహబూబ్ నగర్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం జడ్చర్ల పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌక్ వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగాలు, దేశభక్తి, ధైర్యసాహసాలు ప్రతి భారతీయునికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# అపారమైన దేశభక్తి,ధైర్యం,త్యాగ భావనకు ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్

### నేటి యువతకు స్ఫూర్తిదాయకం నేతాజీ..

### రక్తదాతలను అభినందించిన రైల్వే ఎస్సై సాధు లింబాద్రి,ఐవి ఎఫ్ సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో నేతాజీ యువజన సంఘం బ్రాహ్మణపల్లి వారి సహకారంతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన కామారెడ్డి రైల్వే ఎస్సై సాధు లింబాద్రి,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో చిర స్థాయిలో నిలిచిపోయిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని,నాకు రక్తాన్ని ఇవ్వండి దేశానికి స్వాతంత్రాన్ని ఇస్తాను అనే నినాదంతో యువతలో దేశభక్తి భావననునింపి భారత స్వతంత్ర పోరాటంలో లక్షలాది మంది యువతను భాగస్వాములుగా చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నేటి యువత ఆయన స్ఫూర్తిని తీసుకొని సమాజ హితం కోసం,దేశ అభివృద్ధి కోసం ముందుకు రావాలని సూచించారు రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంస పత్రాలను,హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సహకారంతో బ్యాగులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు మేనేజర్ సామల ప్రకాష్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు మూసుకు నాగరాజు రెడ్డి,ఉపాధ్యక్షులు,గడ్డం సతీష్ రెడ్డి, కార్యదర్శులు ఆకిటి కపిల్ రెడ్డి, ఆకిటి అనుదీప్ రెడ్డి,కోశాధికారి మూసుకు పవన్ రెడ్డి సలహాదారులు అకిటి మల్లారెడ్డి మూసుకు చిరంజీవి రెడ్డి,ఎలుమల గంగారెడ్డి,అకిటి సుమన్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శనివారం 24-01-2026

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

నేతాజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు



**గండీడ్. జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అజేయ ధైర్యసాహసాలకు ప్రతీక అయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని వెన్నాచేడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కేంద్రంలో ఏర్పాటు చేసిన నేతాజీ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నేతాజీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు, ఆయన చూపిన పోరాట మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు ఎదురొడ్డి పోరాడిన నేతాజీ ఆలోచనలు, ఆత్మగౌరవం, దేశభక్తి భావాలు ప్రతి భారతీయుడి హృదయంలో నిలిచిపోయాయని వారు తెలిపారు. "నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే నినాదం నేటికీ దేశాన్ని కదిలిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల నవనిత చెన్నయ్య పాల్గొని మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సాధనలో నేతాజీ పాత్ర అమోఘమని అన్నారు. యువత దేశాభివృద్ధికి పాటుపడుతూ, నేతాజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివమల్లప్ప, నరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొటాల చిన్నయ్య, రామ్ రెడ్డి, పులిందర్ రెడ్డి, ఆశన్న గౌడ్, దశరథ్, వెంకట్ రెడ్డి, రవీందర్ గౌడ్, మహేందర్, ప్రవీణ్ గౌడ్, బాలయ్య, నరేందర్, గిరిజాపతి పాండురంగ చారి, కేశవులు, రాములు తదితరులు పాల్గొన్నారు. వేడుకలు శాంతియుతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నేతాజీకి ఘన నివాళులు అర్పించారు.

# మంత్రి అనసూయను కలిసిన బండ్రు దంపతులు



**ఆలేరు జనవరి 23. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్కను శుక్రవారం నాడు రాష్ట్ర మహిళ అభివృద్ధి సంక్షేమ శాఖ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ దంపతులు మేడారంలోని సమ్మక్క సారల మనకు దర్శించుకునేందుకు వెళుతున్న క్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మంత్రి సీతక్క బండ్రు దంపతులను శాలువాలతో సన్మానించారు....

# ఇలావస్తున్నారు-అలావెళుతున్నారు

-నిలకడ లేక-మూడు నెలల్లో ముగ్గురు..?

-ఈ కమిషనర్ ఎన్ని నెలలో..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపాలిటీ నూతన కమిషనర్ లుగా వస్తున్నారు బాధ్యతలు స్వీకరిస్తున్నారు నిలకడగా లేకుండా వెళుతున్నారు. ఒక్కరు కూడా మూడు నెలలైనా ఉండడం లేదు. మూడు నెలల్లో ముగ్గురు కమిషనర్లు మారారు. నూతనంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీగా పనిచేసిన ఉమామహేశ్వరరావు ఆర్మూర్ ఇంచార్జ్ కమిషనర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కమిషనర్ ఎన్ని నెలలు ఉంటారో నని రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత నవంబర్ 27న కమిషనర్ రాజు వెళ్లారు. ఆయన స్థానంలో నిజామాబాద్ డిప్యూటీ నగర కమిషనర్ గా పనిచేస్తున్న రవికుమార్ ను ఆర్మూర్ ఇన్చార్జి కమిషనర్ గా వచ్చారు. కొన్ని రోజులపాటు పనిచేశారు. రవికుమార్ స్థానంలో డిసెంబర్ 15న ఎలాంటి అనుభవం లేని గ్రూప్ వన్ ఆఫీసర్ శ్రావణికి ఆర్మూర్ రెగ్యులర్ కమిషనర్ గా పోస్టింగ్ ఇచ్చారు. పదవి బాధ్యతలు స్వీకరించి కేవలం నెల రోజులపాటు కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించి ట్రైనింగ్ కోసమని వెళ్లడంతో ఆమె స్థానంలో ఉమామహేశ్వరరావు ఇన్చార్జి కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

**ఉమామహేశ్వరరావు మున్సిపల్ ఎన్నికల వరకేనా**

శుక్రవారం ఆర్మూర్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వరరావు మున్సిపల్ ఎన్నికల వరకే ఉంటారని ఆర్మూర్ పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, సిబ్బంది చర్చించుకుంటున్నారు. కమిషనర్ శ్రావణి ట్రైనింగ్ కోసం అని వెళ్లడంతో మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను నిర్వర్తించడానికి ఉమామహేశ్వరరావు కు ఇన్చార్జి కమిషనర్ గా నియమించినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

# మాక్లూర్ పోలీస్ స్టేషన్ ను డిజిపి తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే పైడి

-పాల్గొన్న ఏసీపీ, జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నియోజకవర్గం మాక్లూర్ మండలం నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిజిపి శశిధర్ రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ భవన ప్రారంభోత్సవంలో జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు అధికారులు, సిఐలు, ఎస?లు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసం చేయించిన సంగీత ఖాందేష్

-పలకలు -నోటు పుస్తకాల పంపిణీ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి మందిరంలో వసంత పంచమి సందర్భంగా మాజీ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది సంగీత ఖాన్దేష్, ప్రత్యేక పూజలు చేసి విద్యార్థులకు వేద పండితుల చేతులమీదుగా అక్షరాభ్యాసం చేయించి విద్యార్థులకు ఉచితంగా పలకలు, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, క్షత్రియ సమాజ్ మాజీ కార్యదర్శి బారడి గంగ మోహన్, డిజే దయానంద్, ఎస?స్కే మహిళా గ్రూప్ సభ్యులు గట్టడి గుండు స్వాతి, విటోబా రాణి, డిజె లతా, బారడ్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటన





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా 12వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డులో మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నందుకు స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎల్లారెడ్డి పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. బస్ స్టాండ్ అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మార్కెట్?లో షాపింగ్ కాంప్లెక్స్?ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని స్పష్టం చేశారు. అదేవిధంగా, సేవాలాల్ జగదంబ మాత ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎల్లారెడ్డి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో శంకర్ దాదా ఎంబిబిఎస్ లు

- జిల్లాలో పుట్టగొడుగుల్లా దర్శనం ఇస్తున్న ఆర?ంపీ ల చికిత్స కేంద్రాలు..
- రోగులకు సూదులు, సెలైన్ బాటిళ్లు ఎక్కిస్తున్న కొందరు ఆర?ంపీ డాక్టర్లు ..
- ప్రజల ధన, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కొందరు శంకర్ దాదాలు ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నాడీ పట్టి రోగికి ఉన్న రోగాన్ని నయం చేయాల్సిన వైద్యం ఈ మధ్య వికటిస్తుంది. వైద్యుల నిర్లక్ష్యమా..! సరైన వైద్య వృత్తి అభ్యసించకనా తెలియదు గానీ దవాఖానాలోకి వెళ్లాలంటేనే జంకాల్సిన పరిస్థితి దాపురించింది. ఓ వైపు ప్రైవేటు దవాఖానాలు ముక్కు పిండి మరీ రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే మరికొందరు వైద్యుల నిర్లక్ష్యం రోగుల ప్రాణాల మీదకు వస్తుంది. ఇటువంటి సంఘటనలు జిల్లాలో పలు సందర్భాల్లో బయటపడుతున్నాయి. ఇటీవల ఓ నవజాత శిశువు సైతం మృతి చెందిన సంఘటన చోటు చేసుకోగా మరో ఘటనలో కేస్ షీట్ మారడంతో ఏకంగా లేని రోగానికి మందులు వాడటంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో దవాఖానాలో ఏం జరుగుతుందో అనే ఆందోళన ప్రజల్లో మొదలైంది. ఇదిలా ఉంటే మరో పక్క కొందరు ఆర్ ఎంపీ, పీఎంపీ వైద్యులు సైతం పెద్ద డాక్టర్లుగా అవతారమెత్తి సెలన్ బాటిళ్లు ఎక్కిస్తూ సొంత వైద్యం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. అలాగే మరికొందరు ప్రైవేటు దవాఖానాలకు ఏజంట్లుగా వ్యవహరిస్తూ కమీషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆస్పత్రుల్లో అనుభవజ్ఞులైన టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది లేకుండా ఆయా దవాఖానాలు కొనసాగించడం ఇలాంటి సంఘటనలకు కారణం అవుతున్నాయనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. నిత్యం వైద్యంపై అప్రమత్తంగా వ్యవహరిస్తూ దవాఖానాలను, రోగులకు ఇచ్చే మందులను పరిశీలించాల్సిన సంబంధిత శాఖ అధికారులు పూర్తిగా పట్టించుకోకపోవడంతోనూ ఇలాంటి ఘటనలకు కారణం అవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా అధికారులు వెంటనే స్పందించి జిల్లాలోనీ ఆయా గ్రామాలలో ఉన్న కొందరు శంకర్ దాదా ( ఆర్.ఎం.పి డాక్టర్ ) లపై సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొందరు ఆర?ంపి ల వల్ల దన, ప్రాణ నష్టం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని ఆసుపత్రులలో సంబంధిత చదువులు , విద్యార్హత లేని సంబంధిత టెక్నీషియన్లు, నర్సులు, నకిలీ డాక్టర్లు సైతం చలామణి అవుతున్నారు. జిల్లా సంబంధిత అధికారులు దీనిపై నిఘా పెట్టకుండా తూ తూ మంత్రంగా ముందే సమాచారం అందించి తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవలే ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఒకే పేరు మీద ఉన్న ఇద్దరు పేషెంట్ల కేర్ షీట్లు మారిపోవడంతో ఒకరి మందులు ఇంకొకరు వాడడంతో ఇటీవల ఒకరు మరణించిన విషయం తెలిసిందే. మానవ జీవితం ఎంతో ముఖ్యమైన జీవితం. టెక్నాలజీ రంగంలో మరింత ముందుకు సాగుతున్న తరుణంలో రోగులను నయం చేసే వైద్య సేవలను సైతం ఆ క్యాడర్లకు సరిపడు విద్యార్హత ఉండాలని ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కోర్సులలో ఉత్తీర్ణులైన వారిని నియమించాలనే వారిని పక్కన పెట్టి అర్హత లేని వారిని ఆస్పత్రిలలో ఉద్యోగులుగా చేర్చుకొని ప్రాణాలకు ముప్పుగా మారారు. ఆయా ఆస్పత్రిలోని మెడికల్ లో సైతం అర్హత కలిగిన వారిని కాకుండా ఇతరుల సర్టిఫికెట్లు లీజుకు తీసుకొని యదేచ్ఛగా మెడికల్ సెంటర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలాంటి ఆసుపత్రులు సెంటర్లపై, ఎలాంటి పర్యవేక్షణ, తనిఖీలు లేకుండా అధికారులు పట్టించుకోవడంలేదని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. వీరిపై నిఘా లేకపోవడంతో మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా వీరిపై నిఘా పెట్టి నకిలీలతో పాటు కల్తీ జాషదాల విక్రయాలపై ప్రభుత్వం, అధికారుల చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సారపాక గోదావరి తీరంలో అక్రమ ఇసుక దొంగల అరాచకం



గోదావరి వరదల సమయంలో ఊరిని ముంచేసే పరిస్థితులను సృష్టిస్తున్న అక్రమ ఇసుక దోపిడీ గజదొంగలు

ప్రకృతిని నమ్ముకున్న ప్రజలు ఒకవైపు.. ప్రకృతిని పిండి కోట్లు సంపాదించాలనే ఇసుక రాబందులు మరొకవైపు



**సారపాక, జనవరి 23(అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక గోదావరి బ్రిడ్జి ప్రాంతంలో ఇప్పుడు యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. అధికారులు అక్రమ ఇసుక రవాణా జరగకుండా అడ్డంకులు సృష్టించినా,చట్టం కళ్ళు గప్పి కొత్త దారులు వేస్తూ గోదావరి తల్లి గొంతు కోస్తున్న అక్రమార్కుల తీరుపై స్థానిక ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు.

**అధికారులు కంచె వేస్తే,దొంగలు దారి తీశారు...**

గతంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా అధికారులు సారపాక బ్రిడ్జి ప్రాంతంలో సిమెంట్ స్తంభాలు నాటి,ట్రెంచ్?లు (గుంతలు) కొట్టిన విషయం మనందరికీ తెలిసిందే. కానీ, ఇసుక దొంగల తెగింపు ముందు ఆ అడ్డంకులు ఏపాటివి? నేషనల్ హైవే స్థలాన్ని ఆక్రమించి, పబ్లిక్?గా "కాంటాలు" ఏర్పాటు చేసి, వ్యాపార ముసుగులో చీకటి ధందాను నడిపిస్తున్నారు. సుందరయ్య నగర్ మీదుగా తాళ్లగూమ్మూరు వైపు ఎవరూ ఊహించని విధంగా గోదావరి ఒడ్డును "ప్రొక్లైన్లతో" నిర్దాక్షిణ్యంగా నరికేసి(తీసివేసి)రాత్రికి రాత్రే కొత్త దారిని నిర్మించుకున్నారు.ఇది కేవలం దొంగ దారి కాదు...రేపు వచ్చే గోదావరి వరదలకు గ్రామాన్ని ముంచేసే "మృత్యు ద్వారం".

**రోజుకు 2 లక్షల టార్గెట్...ఊరు సర్వనాశనం!**

సహజ సిద్ధంగా ఉన్న గోదావరి గట్టును నరికేయడం వల్ల వర్షాకాలంలో వరద నీరు నేరుగా గ్రామంలోకి చొచ్చుకువచ్చే ప్రమాదం ఉంది.ప్రతి సంవత్సరం వరదలతో అల్లాడిపోయే పేద,మధ్యతరగతి ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి,కొంత మంది వారి స్వార్థం కోసం రోజుకు 2 లక్షల రూపాయల టార్గెట్?తో ఈ అక్రమ దోపిడీకి తెరలేపారు.రాత్రి వేళల్లో యంత్రాల సహాయంతో వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను లారీలకు ఎత్తి,ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద ఎత్తున గట్టును నరికేసి దారి తీయడం సాధ్యమా? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.కొంతమంది అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఈ గజదొంగలకు బలాన్నిస్తోంది. అందుకే, ఇక అధికారుల కోసం వేచి చూడకుండా "ప్రజలే పోలీస్ – ప్రజలే రెవిన్యూ" అన్న నినాదంతో సారపాక యువత నడుం బిగించింది.అర్ధరాత్రి వేళల్లో ప్రాణాలకు తెగించి ఇసుక దొంగల అరాచకాలను వీడియోలు,ఫోటోల రూపంలో బంధించి ఉన్నతాధికారులకు పంపిస్తున్నారు.

**అక్రమ ఇసుక రవాణా కట్టడి కోసం కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం**

ఇసుక మాఫియాను అదుపు చేయకపోతే ఊరు నాశనమైపోతుందని గ్రహించిన ప్రజల్లో చైతన్యం కట్టలు తెంచుకుంటోంది.అక్రమాలకు సహకరిస్తున్న అధికారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తామని, త్వరలోనే భారీ ఎత్తున తరలివెళ్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్?ను ముట్టడిస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించి గోదావరి గట్టును పునర్నిర్మించి,ఇసుక గజదొంగలను కఠినంగా శిక్షించాలని సారపాక ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల అధికారుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడంలో ఎన్నికల అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నియమించబడిన రిటర్నింగ్ అధికారులు (ఆర్ ఓ ఎస్), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏ ఆర్ ఓ ఎస్), ఎస్ ఎస్ టి, ఎస్ టి అధికారులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నోటిఫికేషన్ జారీ అయిన దశ నుంచి ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్?ను పకడ్బందీగా అమలు చేయడంలో ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వి వి టి బృందాల బాధ్యత కీలకమని తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు -- కామారెడ్డి, బిచ్కుంద, ఎల్లారెడ్డి, బాన్సువాడకు చెందిన అధికారులకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు తాడ్వాయి శ్రీనివాస్, నర్సింహులు, వెంకట్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ -- (తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్టం ప్రకారం) పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు/ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపరుస్తారు. ఎన్నికల అధికారి (ఆర్ ఓ) ఆధ్వర్యంలో లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేస్తారు. అభ్యర్థులు లేదా వారి లెక్కింపు ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను (ఉండినచో) లెక్కిస్తారు. అనంతరం బ్యాలెట్ పేపర్లు/ఈవీఎంల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. చెల్లుబాటు అయ్యే ఓట్లు, చెల్లని ఓట్లు వేరు చేసి నమోదు చేస్తారు. ప్రతి రౌండ్ ముగింపులో ఫలితాలను ఏజెంట్లకు తెలియజేస్తారు. లెక్కింపు షీట్లను జాగ్రత్తగా నింపి ధృవీకరిస్తారు. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా గుర్తిస్తారు. ఆర్వోఅధికారికంగా ఫలితాన్ని ప్రకటించి రిటర్నింగ్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో చెల్లని (×అఝుశ్రీఅ౧) ఓట్లు నిర్ణయించే విధానం ఒకటికంటే ఎక్కువ గుర్తులు వేస్తే ఆ ఓటు చెల్లదు ప్రిసైడింగ్ ఆఫీసర్ అధికారిక ముద్ర లేకపోతే ఓటు చెల్లదు. బ్యాలెట్ పేపర్?పై ఓటరు పేరు, సంతకం లేదా గుర్తింపు వ్రాసినట్లయితే ఓటు చెల్లదు. ఓటరు ఉద్దేశం స్పష్టంగా తెలియని అస్పష్టమైన ముద్ర ఉంటే చెల్లదు. తప్పు స్థానంలో ముద్ర వేస్తే ఓటు చెల్లదు. చింపబడిన లేదా తీవ్రంగా దెబ్బతిన్న బ్యాలెట్ పేపర్ చెల్లదు. ఒకే చిహ్నంపై రెండు సార్లు లేదా వేర్వేరు చోట్ల ముద్రలు ఉంటే చెల్లదు. తుది నిర్ణయం =ూ/కౌంటింగ్ సూపర్వైజర్ ఎన్నికల నిబంధనల ప్రకారం తీసుకుంటారు. ఏజెంట్ల అభ్యంతరాలు ఉంటే వాటిని నమోదు చేసి నిర్ణయం ప్రకటిస్తారు. ఓటరు ఉద్దేశం స్పష్టంగా, ఎన్నికల నియమాలకు అనుగుణంగా ఉన్నప్పుడే ఓటు చెల్లుతుంది. మున్సిపల్ వార్డ్ మెంబర్ ఎన్నికల వ్యయాలు -- ముఖ్య నిబంధనలు ప్రతి వార్డ్ మెంబర్ అభ్యర్థికి గరిష్ట వ్యయ పరిమితిని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది. నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ఫలితాల ప్రకటన వరకు చేసిన ఖర్చులన్నీ వ్యయంగా పరిగణిస్తారు. ప్రచారం, సభలు, బ్యానర్లు, పోస్టర్లు, వాహనాలు, మైక్?లు తదితర ఖర్చులు వ్యయాల్లో చేరతాయి. అభ్యర్థి స్వయంగా చేసిన ఖర్చులతో పాటు ఇతరులు చేసిన ఖర్చులు కూడా లెక్కలోకి వస్తాయి. ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల వ్యయాల రిజిస్టర్ నిర్వహించాలి. ఆర్వో నిర్దేశించిన తేదీల్లో ఖర్చుల వివరాలను సమర్పించాలి. వ్యయాల పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎక్స్?పెండిచర్ ఆబ్జర్వర్లు ఉంటారు. నిర్ణయించిన పరిమితిని మించి ఖర్చు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. వ్యయాల ఖాతాలు సమర్పించకపోతే లేదా తప్పుడు వివరాలు ఇస్తే అనర్హతకు అవకాశం ఉంటుంది. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ శిక్షణ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఎవశీ రాజు, ఎఎ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని,18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని,ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన,బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అధికారులు,యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా,అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని,ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందని అన్నారు.ఈ సందర్భంగా అధికారులు,ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం,జాతి,కులం,వర్గం,భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా,బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి,ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్,అన్ని శాఖల జిల్లా అధికారులు,ఎన్నికల సిబ్బంది నవీన్,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల ఇటుకల పరిశ్రమపై పోలీస్ తుపాకీ హెచ్చరిక

పిల్లల శ్రమకు కఠిన నోటీసులు, రోడ్డు భద్రత ఉల్లంఘనలకు కఠిన చర్యలు ప్రకటించనున్నట్లు అధికారులు





**కుల్కచర్ల, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటుకల తయారీ కేంద్రాల నిర్వాహకులు, రవాణాదారుల కోసం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో, చట్టపరమైన నిబంధనలను అణగదొక్కడం, వ్యాపార కార్యకలాపాలు నిబంధనల ప్రకారం నిర్వహించడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వంటి అంశాలపై కఠిన సూచనలు ఇవ్వబడ్డాయి.

**పిల్లల శ్రమపై స్పష్టమైన హెచ్చరిక**

ఇటుకల తయారీ కేంద్రాల్లో పిల్లల శ్రమను పూర్తిగా నిషేధించాలని పోలీసులు కచ్చితంగా హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని కేంద్రాల్లో ఈ సమస్యకు సంబంధించి కేసులు నమోదు చేసి, ఆ పిల్లలకు పునరావాసం ఏర్పాటు చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎవరైనా పిల్లల శ్రమలో పాల్పడితే ఎలాంటి సడలింపులు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

**రవాణా వాహనాల నియంత్రణ**

అతిగా లోడ్ చేసిన వాహనాలు, నియంత్రణ లేకుండా నడిపే వాహనాలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని అధికారులు హెచ్చరించారు. వాహనాలను నియంత్రిత వేగంతో, నిబంధనలకు అనుగుణంగా నడపాలని సూచించారు.

**చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు**

ఇటుకల తయారీ, రవాణాలో అక్రమంగా ఇసుక, మట్టి, కట్టెలు వినియోగించడం, విద్యుత్ శాఖ అనుమతి లేకుండా విద్యుత్ వినియోగించడం, పన్నులు చెల్లించకపోవడం వంటి చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

**వాహనాల లైసెన్స్, బీమా సమస్యలు**

కొన్ని వాహనాలు నెంబర్ ప్లేట్లు లేకుండా, డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, ఫిట్?నెస్ సర్టిఫికేట్ లేకుండా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించబడ్డాయి. అటువంటి వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## కారుకొండలో సమగ్ర భవిత ఆక్టివిటీ సెంటర్, గ్రామపంచాయతీ భవనాల ప్రారంభం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

గ్రామీణ విద్యాభివృద్ధికి ఆక్టివిటీ సెంటర్లు కీలకం -- ఎమ్మెల్యే

కారుకొండ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా చర్యలు --ఎమ్మెల్యే

ప్రజల మధ్య అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





**నవాబ్ పేట్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నవాబ్?పేట్ మండలంలోని కారుకొండ గ్రామంలో సమగ్ర శిక్ష నిధులతో రూ.11 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సమగ్ర భవిత ఆక్టివిటీ సెంటర్ భవనం మరియు గ్రామపంచాయతీ భవనాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్య, అభ్యాసం, నైపుణ్యాల అభివృద్ధికి సమగ్ర భవిత ఆక్టివిటీ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు మరియు యువత ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామ పరిపాలన మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

## వసంత పంచమి సందర్భంగా అక్షర గ్రామర్ స్కూల్లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం




**మహమ్మదాబాద్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మహమ్మదాబాద్ మండల పరిధిలోని దేశాయిపల్లి ఎక్స్?రోడ్ వద్ద గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో సరస్వతీ దేవి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విద్యాభివృద్ధికి ప్రతీకగా భావించే ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించి సరస్వతీ దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాలు రాయించడం ద్వారా వారి విద్యా ప్రస్థానానికి శుభారంభం కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించుకోవడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి, గ్రహణశక్తి, మేధాశక్తి పెరుగుతాయని, విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఇది దోహదపడుతుందని తెలిపారు. సరస్వతీ దేవి కృపతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యకు ఉన్న ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించడంతో పాటు పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసి భక్తి, విద్యా వాతావరణంలో కార్యక్రమాన్ని ముగించారు.

## నామకరణానికి హాజరైన మాజీ జెడ్పీటిసి తిరుమల గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల బారాస నాయకుడు కుంచాల ఇందిరా సత్యనారాయణ మనవడి నామకరణానికి మాజీ జెడ్పీటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ తో పాటు పలువురు హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పెరిక సంఘం అధ్యక్షుడు మర్రి శేఖర్. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు. కాంగ్రెస్ నాయకులు సుధాకర్ యాదవ్. మల్లేష్ యాదవ్. బుర్రి లింగం. మీడియా కోఆర్డినేటర్లు పిన్నెం రామ చంద్రం. రవి. రాజేందర్. కానుగంటి శంకర్. పాటు పలువురు పాల్గొన్నారు.

## కొంరెడ్డి పల్లి పాఠశాలలో కర్తవ్య బోధ్ దివస్

విద్యార్థులు మహానుభావుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాంగోపాల్ నాయక్



**గండీడ్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండల పరిధిలోని కొంరెడ్డి పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కర్తవ్య బోధ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పాలమూరు జిల్లా అధ్యక్షులు రాంగోపాల్ నాయక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహానుభావుల జీవితాలు ప్రతి విద్యార్థికి ఆదర్శమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగితే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. విద్యతో పాటు మంచి విలువలు, బాధ్యతాయుతమైన ఆలోచన విధానం అలవర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. జీవిత ప్రయాణంలో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని మహానుభావుల జీవిత చరిత్రలు ఇస్తాయని తెలిపారు. కర్తవ్య భావనతో చదువుతూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం పెంపొందించేందుకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం డి. రాములు, హీరాలాల్, ఎ. ఉమాదేవి, రాంచందర్ రాథోడ్, ఇంతియాజ్, ఉమర్ ఖాన్, బి. లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఏవీఆర్ గ్లోబల్ స్కూల్



**గండీడ్. జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** విద్య, జ్ఞానానికి అధిష్ఠాన దేవత అయిన సరస్వతి దేవిని పూజించే వసంత పంచమి పర్వదినాన్ని ఏవీఆర్ గ్లోబల్ స్కూల్?లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పసుపు రంగు పుష్పాలు, అలంకరణలతో కళకళలాడింది.కార్యక్రమంలో భాగంగా సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే ఈ పర్వదినం విద్యార్థుల జీవితాల్లో జ్ఞానం, విజ్ఞానం, సృజనాత్మకత పెంపొందించాలని ఆకాంక్షిస్తూ వేడుకలు నిర్వహించారు.విద్యార్థులు పసుపు రంగు వస్త్రధారణతో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్లోకాలు, భజనలు ఆలపించడంతో పాటు వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించే ప్రసంగాలు వినిపించారు. జ్ఞానం మనిషికి దారి చూపుతుందని, విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వివరించారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కారవంతులుగా ఎదగాలని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి సంప్రదాయ పండుగల నిర్వహణ వల్ల విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వసంత పంచమి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## ఈ. ఎల్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యావసర సరుకులు అందజేత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ గట్టుప్పల్ మండలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం పరిధిలోని గట్టుప్పల మండల కేంద్రంలో ఇటీవల చేనేత కార్మికులు మండల మధు మరణించడం తో వారి కుటుంబనికి.. అండగా ఈ.ఎల్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యావసర వస్తువులు వారి కుటుంబనికి ఫౌండేషన్ సభ్యులు పెద్దగోని మనోజ్,గౌరిగ శంకర్,ప్రవీణ్ రెడ్డి,బండ స్వామి,బండా రవితేజ,మలిగే హరికృష్ణ,వట్టికోటి నరేష్,మండల యశ్వంత్,మండల శ్రవణ్,మరియు తదితరులు అందజేశారు..

## గాజులపేట మట్టి పాత్రల శిక్షణ కేంద్రం పరిశీలించిన నాబార్డ్ అధికారి

భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ





**మహబూబ్?నగర్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్?నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం గాజులపేట సమీపంలో ఉన్న మొల్ల మాంబ పోటరీ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ మట్టి పాత్రల తయారీ శిక్షణ కేంద్రాన్ని హైదరాబాద్ నుంచి వచ్చిన నాబార్డ్ అధికారి విజయ్ కుమార్ గురువారం సందర్శించి పరిశీలించారు. కేంద్రంలో కొనసాగుతున్న మట్టి పాత్రల తయారీ శిక్షణ విధానాలను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణను మరింత నాణ్యంగా, ఉపయోగకరంగా నిర్వహించేందుకు అవసరమైన పలు సూచనలు, సలహాలను ఆయన సంస్థ నిర్వాహకులకు అందించారు. అలాగే మట్టి పాత్రల పరిశ్రమ అభివృద్ధి, శిక్షణార్థులకు ఉపాధి అవకాశాల విస్తరణ, మార్కెట్ అనుసంధానం వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణను చర్చించారు. నాబార్డ్ సహకారంతో సంప్రదాయ వృత్తులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్?నగర్ జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు బుగ్గన్న, కంపెనీ చైర్మన్ రామచంద్రయ్య, సీఈఓ సుధాకర్, జనరల్ సెక్రటరీ దశరథ్ పాల్గొన్నారు. అలాగే డైరెక్టర్లు నర్సింహులు, మల్లేష్, నారాయణ, లక్ష్మయ్య, చంద్రకళ, సావిత్రి, సలహాదారులు గాజులపేట రామచంద్రయ్య, బాలచందర్, వృత్తిదారులు కొండన్న, కిషోర్, నాగరాజు, శివ, మణెమ్మ, కంపెనీ ట్రైనర్ ఎల్లప్పతో పాటు క్లస్టర్ సభ్యులు హాజరయ్యారు.

## రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబానికి అండగా నిలిచిన ఈ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్...!

రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన యువకుడికి అండగా

కృత్రిమ కాలు అమర్చి మానవత్వాన్ని చాటుకున్న ఈ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్



**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు మండలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో నడవడికను దూరం చేసింది. అసలే రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం నేనున్నానంటూ ముందుకు వచ్చిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆ యువకుడికి మళ్ళీ నడిచే ధైర్యాన్ని ఇచ్చింది. మునుగోడు మండలం కలవలపల్లికి చెందిన వంటేపాక గణేష్ వాటర్ ప్యూరిఫైయర్ టెక్నీషియన్ గా పని చేస్తూ, ముంబైలో కూలి పని చేసే తండ్రి దశరథకు చేదోడు వాదోడుగా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నాలుగు నెలల క్రితం దేవరకొండలో పని ముగించుకుని తిరిగి వస్తుండగా, నల్గొండ సమీపంలో కారు ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో గణేష్ కుడి కాలు కోల్పోయాడు..కాలు లేకపోతే పనికి వెళ్ళలేను..పని చేయకపోతే ఇల్లు గడవదు అని కుమిలిపోతున్న గణేష్ గురించి తెలుసుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అభయహస్తం అందించారు. అతనికి కృత్రిమ కాలును ఉచితంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో గణేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. పేదరికంతో ఏ ఒక్కరూ విద్య ,వైద్యానికి, ఉపాధికి దూరం కాకూడదన్నదే తమ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు..

## విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు



**చౌటుప్పల్ జనవరి 23. (అఖండభూమి న్యూస్):** విద్యుత్ ద్వారానే ఏదైనా సాధించవచ్చునని గ్రీన్ గ్రో విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య జ్ఞానం కలలకు ఆదిదేవత స్వరూపమైన సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి, వసంత రుతువు వాతావరణంలో పాఠశాల ప్రాంగణమంతా కలకలలాడించారు. వసంత పంచమి కేవలం పండుగ మాత్రమే కాదని, విద్యా విలువలు, జ్ఞాన ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. విద్యార్థులు మంచి విలువలతో, క్రమశిక్షణతో సమాజానికి ఉపయోగ పడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ బాలిక దినోత్సవం బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమం






**మహబూబ్ నగర్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మహబూబ్?నగర్, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని డి. ఇందిరా, ప్రధాన న్యాయ సహాయ న్యాయమూర్తి మమతా రెడ్డి నిర్వాహించారు. కార్యక్రమంలో బాలికల హక్కులు, విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం మరియు బాలికల భద్రతపై విస్తృతంగా వివరించారు. ప్రతి బాలికకు సమాన అవకాశాలు, రక్షణ, గౌరవం అందుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాలికలపై జరుగుతున్న వివక్ష, హింసను నిర్మూలించడానికి సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ హక్కుల కోసం నిలబడాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. విద్యార్థినులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు విస్తృత సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు సొంతింటి కల సాకారం తిరుమలాపూర్?లో నూతన 'ఇందిరమ్మ ఇల్లు' ప్రారంభం





**మహబూబ్ నగర్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన 'ఇందిరమ్మ ఇల్లు'ను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించడం ప్రభుత్వ సంకల్పమని ఆయన తెలిపారు. అనిరుధ్ రెడ్డి చెప్పినట్లు, "ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థవంతంగా అమలు కావడం ద్వారా పేద ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రతి కుటుంబానికి సురక్షిత, గౌరవప్రద నివాసం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత" అని జోరుగా తెలిపారు. తిరుమలాపూర్ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో హర్షోద్రేకంగా పాల్గొని, కొత్త ఇల్లు ప్రారంభాన్ని సానుకూలంగా స్వీకరించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పంచర్ షాప్ దగ్ధం ఘటనాస్థలానికి ఎమ్మెల్యే





**మహబూబ్ నగర్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన దురదృష్టకర అగ్నిప్రమాదంలో కాకర్ల ఆంజనేయులు నిర్వహిస్తున్న పంచర్ షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసి దిగ్భ్రాంతికి గురైంది. విషయం తెలుసుకున్న వెంటనే జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితులను పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పారు. ఇలాంటి అనూహ్య ఘటనలు జీవనాధారాన్ని దెబ్బతీస్తాయని, ప్రభుత్వం మరియు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థికసాయం అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## జగదీశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు



**ఆలేరు జనవరి 23.(అఖండభూమి న్యూస్):** స్వల్ప అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరి, చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, నల్లమోతు భాస్కర్ రావు, నోముల భగత్, రమావత్ రవీంద్ర కుమార్, ఓ నరసింహ రెడ్డి, బిఆర?స్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ సరస్వతీ విద్యానికేతన్ లో వసంత పంచమి ఉత్సవం



**చర్ల, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి విద్యానికేతన్ యాజమాన్యం వారు స్కూలు ప్రాంగణంలోనే విద్యార్థులకు జ్ఞానం,విద్యాభివృద్ధి, ఉన్నత చదువులకు శ్రీ సరస్వతీ దేవి సంపూర్ణ అనుగ్రహార్థం, సరస్వతి దేవి ప్రీత్యర్థం సరస్వతి పూజ సరస్వతి దేవి హోమం విద్యార్థిని విద్యార్థులచే స్వయంగా నిర్వహింప చేశారు.ఈ వసంత పంచమి శ్రీ పంచమి అనే ఈరోజునే సరస్వతి దేవి జన్మించారని,ఈ రోజున విద్యార్థిని విద్యార్థులు సరస్వతి దేవిని జ్ఞానం,ఉన్నత విద్యల కొరకు పూజించాలని శ్రీపంచమిని విద్యారంభ దినమని, వాగ్దేవిని ఆరాధించి,అక్షరాభ్యాసం చేయాలని బ్రహ్మవైవర్త పురాణం తెలియజేస్తుంది అని,శాంతమూర్తియైన సరస్వతీ దేవి ఒకచేత వీణ,మరోచేత పుస్తకం,జపమాల,అభయ ముద్రలను ధరించి ఉంటుందని,ఈ రూపం విద్య,జ్ఞాన,బుద్దులకు ప్రతీక అని ఆమె కరుణతోనే విద్యాప్రాప్తి, జ్ఞానప్రాప్తి దక్కుతుందని సంస్థ డైరెక్టర్ లిఖిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 18 ఏళ్లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

తహసీల్దార్ మల్లికార్జున్ రావు



**గండీడ్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని గండీడ్ తహసీల్దార్ మల్లికార్జున్ రావు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గండీడ్ మండల కేంద్రంలోని విశ్వ భారతి జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని తెలిపారు. ఓటు హక్కు ద్వారా ప్రజలే తమ పాలకులను ఎన్నుకుంటారని, అందుకే ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రత్యేకంగా తొలిసారి ఓటు హక్కు పొందుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఓటరు నమోదు, సవరణలు, చిరునామా మార్పు తదితర అంశాలపై అధికారులు విద్యార్థులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుంటామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది...!



ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్): ఓటు వజ్రాయుధం లాంటిదని భారత రాజ్యాంగం కల్పించిన ఈ హక్కుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిఐ ఆదిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం,ఎంఈఓ సుధాకర్ రెడ్డి అన్నారు. సీనియర్ పాత్రికేయుడు రాపోలు ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ కేశాని శ్రీధర్ రెడ్డి సంయుక్తంగా రూపొందించిన ఓటర్ అవగాహన కరపత్రాలను శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు విడుదల చేశారు. మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు ఆవశ్యకత వివరించారు. ఓటు ఏ విధంగా ప్రజలకు ఒక వజ్రాయుధంగా వచ్చింది తెలియజేశారు. ప్రతి సామాన్యునికి తెలియజేసేలా కరపత్రాన్ని రూపొందించిన జర్నలిస్టులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, చేనేత పరిరక్షణ సేవాసమితి అధ్యక్షుడు చెరిపల్లి కృష్ణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకన్న,ఏలే శీను, రాపోలు జగదీష్, కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## బెల్లంపల్లి టిడిపి కార్యాలయంలో నార లోకేష్ జన్మదిన వేడుకలు





బెల్లంపల్లి జనవరి 23(అఖండ భూమి న్యూస్):మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టిడిపి అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా స్వీట్లు పంచుకుంటూ జన్మదిన సంబరాలు చేసుకున్నారు.అలాగే దివంగత తాత ఎన్టీఆర్ ను మరిపిస్తూ మురిపిస్తూ కన్న తల్లిదండ్రుల కు పుత్రుత్వాన్నిస్తూ నమ్మిన తెలుగు ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసాన్ని రేకెత్తిస్తున్న నువ్వు వందేళ్ళ వర్ధిల్లాలని భగవంతుడు నీకు ఆయురారోగ్యాన్ని ఇవ్వాలని తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టీ ఎన్ టీ యూ సీ టీ. మని రాంసింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ. జీవరత్నం, ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, ఎస్ కే అస్గ ర్ బాషా మదాసి గోపాల్, గైని తిరుపతి, సీ హెచ్. రమేష్, తాండూరి మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, బీ. సత్యనారాయణ, పుల్లూరి పోశం తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వానికి-ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేయాలి : డాక్టర్ కోడి శ్రీనివాసులు...!

ఘనంగా 'జనంసాక్షి' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 23 (అఖండ భూమి న్యూస్): జనంసాక్షి తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం-2026 క్యాలెండర్?ను శుక్రవారం చండూరులో గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా ఆవిష్కరించారు,ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో, సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వెలుగులోకి తేవడంలో పత్రికలు ముందుండాలని సూచించారు..పత్రికలు నిస్వార్థంగా, నిబద్ధతతో వార్తా కథనాలు రాయాలని, నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు..అక్షర ఆయుధంగా పనిచేస్తున్న 'జనంసాక్షి' దినపత్రిక' భవిష్యత్తులో ప్రజల మన్ననలు పొందుతూ,మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆకాంక్షించారు..

## మహబూబ్ నగర్ జిల్లా రియల్ ఎస్టేట్ క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబ్ నగర్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్): బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబ్?నగర్ జిల్లా క్యాలెండర్?ను రాష్ట్ర అధ్యక్షులు ముహమ్మద్ అన్వర్ హుస్సేన్ ఘనంగా ఆవిష్కరించారు. మహబూబ్?నగర్ పట్టణంలోని శ్రీరామ్ కాలనీలో గల సంఘం కార్యాలయంలో జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం మహబూబ్?నగర్ జిల్లా కార్యవర్గం రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన అనేక సమస్యలను సమర్థంగా పరిష్కరించిందని తెలిపారు. ఈ ఏడాది కూడా రెండు మూడు సంస్థలకు సంబంధించిన కీలక సమస్యలను వచ్చాయని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేందుకు కార్యవర్గం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుతం కార్యవర్గంలో యువకులు చురుకుగా, ఉత్సాహంగా పనిచేస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. త్వరలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యవర్గ సభ్యులకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ రియల్టర్ అవార్డులను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కన్వీనర్ జనార్దన్ రెడ్డి, కో కన్వీనర్ సంధ్యా శివలీల, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, రవీందర్?లను రాష్ట్ర అధ్యక్షులు శాలువాలతో సత్కరించారు. జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారంలో అన్ని జిల్లాలతో పోటీపడి మహబూబ్?నగర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కార్యవర్గ సభ్యులతో కలిసి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా కో కన్వీనర్ సంధ్య శివలీల, కోర్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, భానుప్రకాశ్, కురుమూర్తి, మహబూబ్ అలీ, శివారెడ్డి, చంద్రశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్కాల, ఉపాధ్యక్షులు జయప్రకాశ్, రవీందర్, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, రఫీక్, నజీర్, కార్యవర్గ సభ్యులు చిరంజీవి, వెంకటేష్, రహమత్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీలో భారీగా చేరికలు



బెల్లంపల్లి జనవరి 23(అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ డి.ఆర్. శ్రీధర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి బస్తీకి చెందిన బడికెల అవినాష్ నాయకత్వంలో 30 మంది సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సిపిఐ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పార్టీ,ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసి ప్రజలకు ఎన్నో హక్కులను కార్మికులకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన పార్టీ,ఈ పార్టీ ప్రజలందరూ ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండా చంద్రమాణిక్యం,రత్నం రాజం,బొంతల లక్ష్మీనారాయణ,నాయకులు కామెర దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు..

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న బంద్రు దంపతులు











ఆలేరు జనవరి 23. (అఖండభూమి న్యూస్): ఆదిమ విద్య ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం అయిన సమ్మక్క సారలమ్మను శుక్రవారం నాడు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం సాంప్రదాయ రీతిలో నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవారల ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసి ఆత్మ ఉండిపోయిన జాతరకు కాకతీయుల తిరుగుబాటు చేసిన వీరత్వం, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరకు కుటుంబ సమేతంగా హాజరై దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన వీరవనితలు సమ్మక్క సారలమ్మ అని కొనియాడారు.

# అక్షరాభ్యాసం చేయించిన మాజీ కౌన్సిలర్ పండిత్ ప్రేమ్

-వసంత పంచమి సందర్భంగా..

-ఉచితంగా పలకలు -నోటు పుస్తకాల పంపిణీ..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, పట్టణంలో గల రామ్ మందిర్ పాఠశాల ఆవరణలోని సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా మాజీ కౌన్సిలర్ పండిత్ ప్రేమ్ సరస్వతీ తల్లికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు సరస్వతి అమ్మవారి ఎదుట అక్షరాభ్యాసం చేయించి, ఉచితంగా పలకలు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నవనాథపురం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రామస్వామి గుట్ట తండాలో త్రాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ






మహబూబ్ నగర్. జనవరి 23. (అఖండ భూమి న్యూస్ ) : మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం రామస్వామి గుట్ట తండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రామస్వామి గుట్ట తండా ప్రజలకు ఇచ్చిన మొదటి హామీ అమలు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాభివృద్ధికి భవిష్యత్తులో మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీ, గ్రామ ప్రజల తరపున సర్పంచ్ అందజేసిన వినతి పత్రం మేరకు సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, హై మాస్ట్ లైట్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని చెప్పారు. ఒక్కొక్కటిగా గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిద్దామని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే శుద్ధి చేసిన మంచి నీటిని త్రాగాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పేర్కొన్న ఆమె, పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఏ పనినైనా సమర్థవంతంగా నిర్వహించగలమని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని బీఆర స్ లోకి మట్టెల శ్రావణ్

-ఆహ్వానించి-24వ వార్డు నుంచి హామీ ఇచ్చిన జీవన్ రెడ్డి..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉదయం లేవగానే కాంగ్రెస్ పార్టీ , వినయ్ రెడ్డి కార్యక్రమాలను సైతం స్టేటస్, సోషల్ మీడియాలో పెట్టి ప్రచారం చేసే కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టెల శ్రావణ్ కు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసింది. తనను కాదని వేరే వార్డు వారికి 24వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేస్తున్న మట్టెల శ్రావణ్ 24వ వార్డు కు బీసీ జనరల్ అనుకూలంగా రావడంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు ఆశించి భంగపడడంతో కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిఆర?స్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బిఆర?స్ పార్టీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ నిస్వార్థంగా పనిచేసే నాయకులు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదని, దీనికి నిలువెత్తు నిదర్శనం విశ్వకర్మ ముద్దుబిడ్డకు జరిగిన అన్యాయమే నిదర్శనం అన్నారు. పనిచేసే నాయకులకు అన్యాయం జరగకుండా కాపాడుకునేది ఒక్క బీఆర?స్ పార్టీ యే అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మట్టెల శ్రావణ్ పార్టీ మారడంతో తమ భవిష్యత్తు ఏంటని కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సర్పంచులు ముందుండాలి

మహబూబ్?నగర్ రూరల్ పోలీసుల 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం





మహబూబ్ నగర్, జనవరి 23 (అఖండ భూమి న్యూస్): జిల్లా ఎస్పీ డి. జానకి ఐపిఎస్ ఆదేశాల మేరకు మహబూబ్?నగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బండమీదిపల్లి గ్రామంలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస్ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్?నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్ పాల్గొని గ్రామ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామ సర్పంచులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలైన త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, తప్పు మార్గంలో వాహనాలు నడపడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. తమ తమ గ్రామాల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను తగ్గించడంలో సర్పంచులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్?నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచుల శిక్షకులు, గ్రామ సర్పంచులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఆలేరు జనవరి 23. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన రాఘవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు హాజరై మాట్లాడుతూ మీరు రక్తాన్ని ఇవ్వండి, నేను దేశానికి స్వాతంత్రం తీసుకు వస్తాను అని పిలుపునిచ్చిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటితరం యువతకు ఆదర్శనీయమని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 36 మంది రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్, ఆర్టిఐ సభ్యులు కుర్షిద్ పాషా, కార్యదర్శి నరసింహరాజు, భారత మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నరసింహులు, బిజెపి పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, సర్దార్ సర్వాయి పాపన్న యువసేన అధ్యక్షులు ఘనగాని రాము గౌడ్, సీసా రాజేష్ గౌడ్, అయిలి సందీప్ గౌడ్, దూడల రాజశేఖర్ గౌడ్, స్పందన ఫౌండేషన్ చైర్మన్ పంతం కృష్ణ, మాజీ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, నాయకులు జింకల రామకృష్ణ, వి ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పటేల్ వంశీ రెడ్డి, బిజెపి నాయకులు పూల హనుమంతు, కటకం వెంకటేష్, నాయకులు యాట శివ, ఎండి అంజద్, కడకంచి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరమ్మ న్యాయం చేయండి

-తన ఇంటిని మోసం చేసి కోడలి పేరుపై మార్పించారు..

-మోసం చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, కారోబార్ శ్రీకాంత్ లు..

-బాధితురాలు సౌడ ప్రమీల ఆరోపణ..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 23 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, నియోజకవర్గం ఆలూర్ మండలం మిర్ధపల్లీ గ్రామంలోని తన సొంత ఇంటిని నమ్మించి మోసం చేసి తన కొడుకు భార్య పేరు పై గిఫ్ట్ డిడ్ చేయించినందున జిల్లా కలెక్టరమ్మ విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితురాలు సౌడ ప్రమీల అన్నారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆలూర్ మండలం మిర్ధాపల్లి గ్రామంలో 3-90/1 అనే ఇంటి నెంబర్ తో సొంత ఇల్లు ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని పేర్కొంటూ గ్రామ కార్యదర్శి నవీన్, కారోబార్ శ్రీకాంత్ లు నమ్మించి ఫోటోలు, సంతకాలు తీసుకున్నారన్నారు. వాటితోనే తన కుమారుడు సౌడ గంగాధర్ అలియాస్ గిరి నా ఇంటిని తన పేరుపై మార్చుకున్నాడని ఆమె చెప్పారు. ఆ తర్వాత తన కొడుకు గిరి భార్య సౌడ పల్లవి పేరుపై గిఫ్ట్ డిడ్ చేయించారని పేర్కొన్నారు. తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని గ్రామ కార్యదర్శి, కారోబార్ లు నమ్మించి సంతకాలు తీసుకొని మోసం చేశారని ఆమె ఆరోపించారు. కుమారుడు గిరి తన బాగోగులు చూడకుండా ఐదేళ్ల నుంచి తీవ్రంగా హింసిస్తూ కొడుతున్నాడని ఆమె కన్నీరుమున్నీరయింది. తన ప్రమేయం లేకుండానే తన ఇంటిని కోడలు పల్లవి పేరుపై మార్పిడి జరిగిన విషయమై కలెక్టర్ అధికారులతో పూర్తిస్థాయి విచారణ జరిపి తిరిగి ఇంటిని తన పేరుపై మార్చాలని ఆమె కోరారు. మిర్ధపల్లి గ్రామ కార్యదర్శి, కారోబార్లపై విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రలోభాలకు గురిచేసి, వివిధ రాజకీయ పార్టీలను విచ్ఛిన్నం చేసే బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి

సిపిఎం జిల్లా నాయకులు యాదగిరి...



మోత్కూర్ జనవరి 23. (అఖండభూమి న్యూస్): రానున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేసి, వివిధ రాజకీయ పార్టీలను విచ్చిన్నం చేసే బిజెపి పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం జిల్లా నాయకులు బోల్లు యాదగిరి కోరారు. శుక్రవారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో సిపిఎం నాయకులు కురుమేటి యాదయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి పొందాలని మతోన్మాద బిజెపి పార్టీ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నడూ లేని విధంగా గత 11 సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం ప్రజలపై పన్నుల బారాలను మోపుతూ, పేద ప్రజలకు జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని సైతం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మికులు తమ రక్తాన్ని చిందించి, పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కాలరాసి, కార్పొరేట్ సంస్థల కొమ్ము కాస్తూ, పేద ప్రజలు, కార్మికుల పొట్ట కొడుతున్న బిజెపికి తగ్గిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు చైతన్యవంతం కావాలని కోరారు. బిజెపి విధానాల ద్వారా దేశం అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురవుతుందని చెప్పారు. వికసిత భారత్ పేరుతో దేశాన్ని వెనుకబాటుతనానికి గురిచేస్తూ, భవిష్యత్తు తరాలకు ఎలాంటి భరోసా లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు చైతన్యవంతమై తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, మండల నాయకులు రాచకొండ కనకయ్య, బండి రవి, మెతుకు అంజయ్య, కురుమేటి సోమయ్య, మెతుకు సాయిలు, శేఖర్, రాచకొండ నవీన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు....

## ఆలేరులో ఘనంగా కేల్ సంసద్ మహోత్సవం



ఆలేరు జనవరి 23.(అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం నాడు బిజెపి పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పీఎం కేల్ సంసద్ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్, ఖేల్ సంసద్ మహోత్సవ నిర్వాహకులు, భువనగిరి పార్లమెంటు కన్వీనర్ గంగిడి మనోహర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ ఖాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడల ద్వారా యువత అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పగడాల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, కామిటికారి కృష్ణ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, చిరిగే శ్రీనివాస్, వడ్డేమాన్ నరేందర్, సముద్రాల కల్పన, పబ్బోజ్ విజయలక్ష్మి, తేరాల మంజుల, పట్టణ ప్రధాన కార్యదర్శి పూల హనుమంతు, పాలేరు పట్టణ పీఎంకేల్ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ప్రముఖ వ్యాయామ విశ్రాంత ఉపాధ్యాయులు పూల నాగయ్య, కన్వీనర్ మైదం భాస్కర్, కో కన్వీనర్ పేరపు ఆనంద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎలుగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్, ఉపాధ్యక్షులు సుక్క రాజు, పసుపునూరి వీరేశం, బడుగు జహంగీర్, చిలుగురి నర్సిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, పాశికంటి సంపత్, మొరిగాడి వైకుంఠం, పరమని స్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు....

## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం



ఆలేరు జనవరి 23. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని దక్షిణ కాశీ బింబవతి పట్నం అగు కోలను పాక గ్రామంలో వెలసిన శ్రీ మహా రేణుకా మాత (ఎల్లమ్మ) ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర మాఘమాస శుక్ల పంచమి, శుక్రవారం రోజున శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షిల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏమల్ల అరుణ దేవి ఉపేందర్ రెడ్డి, తుమ్మల పద్మ లక్ష్మారెడ్డి దంపతులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పాండురంగ శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రిలు ముందుగా గణపతి పూజ, పుణ్యవచనం, చండీ హోమం, మంత్రపుష్పం, అమ్మవారికి మంగళ స్నానం, అలంకరణ, పూర్ణహుతి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షుల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం అమ్మవారికి బోనాలు సమర్పించి, పల్లకి సేవతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు గాదె సోమిరెడ్డి, రాజయ్య, నరసింహులు, రమేష్, కొండల్, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



రాజపేట జనవరి 23. (అఖండభూమి న్యూస్): దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సైన్యాన్ని గడగడ లాడించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ కోయ మధు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బోస్ అహింస మార్గంలో కాకుండా హింస మార్గంలో పోరాటం ద్వారా స్వాతంత్రాన్ని సాధించవచ్చు నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రారంభించి, దేశ యువతి, యువకులకు శిక్షణ ఇచ్చి, నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను దేశానికి స్వాతంత్రం సాధిస్తాను అని నినాదం ఇచ్చారని గుర్తు చేశారు. జననం తప్ప మరణం ఎరుగని ఏకైక నాయకులు సుభాష్ చంద్రబోస్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుభాష్ చంద్రబోస్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరస్వతి కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్, దాచేపల్లి శ్రీనివాస్, బెడిద కృష్ణ, సట్టు రవీందర్, పంచాయతీ కార్యదర్శి సాయిలు, సాధనబోయిన శంకర్, బూరుగు శేఖర్ రెడ్డి, గుర్రం శ్రావణ్, మెండు భగవాన్ రెడ్డి, సకినాల చిరంజీవి, ఐరేని శ్రీధర్, పరశురాం, దిడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు....

## విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన ప్రభుత్వ విప్



ఆలేరు జనవరి 23.(అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకా నగర్ కు చెందిన బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజయం సాధించిన జట్లకు శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా యువకులలో మంచి స్నేహభావం పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులలోని ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలను నిర్వహించిన బజరంగ్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఊట్కూరి సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, బజరంగ్ యూత్ అధ్యక్షులు సీసా సాయి, బరిగే వెంకటేష్, కంసాని మహేష్, మోరిగాడి వంశీనాథ్, రాజబోయిన రాజు, సందీప్, శరత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.